

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 పేజీలు : 8


# వృత్తి నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి

## ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి)**

సమాజ అభివృద్ధిలో వృత్తి నైపుణ్యాలు కలిగిన విశ్వక ర్మల పాత్ర ఎంతో కీలకమని, వారి సంక్షేమానికి ప్రభుత్వం సముచిత ప్రాధాన్యతని స్తోందని ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. గురువారం ఆది లాబాదు కలెక్టరేట్ సమావే శ మందిరంలో నిర్వహించిన విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఆయనముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సల హాదారులు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో శ్రమ కు, సాంకేతికతకు రూపమి చ్చిన విశ్వకర్మ సేవలు చిర స్మరణీయమని, వారి అభ్యు న్నతికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవాల ద్వారాభ విష్యత్ తరాలకు వారి సేవలు తెలియజేయవచ్చుని, తద్వారా యువత మంచి మా ర్గాన్ని ఎంచుకునే ఆస్కారం ఉందన్నారు. ప్రతి ఒక్కరు జిల్లా అభివృద్ధిలో భాగస్వా ములు కావాలని ఆకాంక్షిం చారు. సమాజానికి వెన్నుద న్నుగా నిలు స్తున్న చేతివృ త్తుల వారిని అన్నివిధాలా

# సింగరేణి లాభాల వాటా బోనస్ వెంటనే చెల్లించాలి

## కొత్తగూడెంలో సర్ఫేస్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

## ఏబీకేఎంఎస్-బీఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ సంస్థ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) కార్యదర్శి పి. మాధవ నాయక్ డిమాండ్ చేశారు. భగవాన్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ కార్మిక దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా కొత్తగూడెం ప్రాంతంలోని పీవీకే--5 ఇన్‌క్లైన్, కార్పొరేట్ సెంట్రల్ వర్క్‌షాప్, బీఎంఎస్ కార్యాలయం వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలు





# సెప్టెంబర్ 17 ను స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్

# యాదాద్రికి నైనీ బొగ్గు సరఫరా పెంపుపై సింగరేణి ఫోకస్

## రోజుకు 10 వేల నుంచి 14 వేల టన్నులకు రవాణా పెంపు లక్ష్యం

## సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి కీలక ఆదేశాలు



# సెప్టెంబర్ 17 ను స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు**

**కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్**





**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సెప్టెంబర్ 17 సందర్భంగా ఈ స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకుని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కు అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, కమిషనరేట్ కార్యాలయ భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతంతో పాటు రాష్ట్ర గీతం లి"జయ జయహే తెలంగాణ"ను ఆలపించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలందరికీ ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రక దినమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తెలంగాణ ప్రాంతం ప్రజాపాలనలోకి వచ్చిన సెప్టెంబర్ 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ఇదే రోజున అప్పటి నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై, సమగ్ర భారతదేశంలో అంతర్భాగంగా మారిందన్నారు. ఈ చారిత్రక పరిణామం కోసం నాడు ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేసిన వారందరినీ ఈ సందర్భంగా గౌరవంగా స్మరించుకోవాలని తెలిపారు. వారి త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేసేలా ప్రోత్సహించాలని సూచించారు. పోలీస్ శాఖ తరఫున ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారికి భద్రత, సౌకర్యాలు కల్పించడం, శాంతి భద్రతలను మరింత పటిష్టంగా పరిరక్షించడం తమ ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందిస్తూ, శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, ఏవో శ్రీనివాస్, ఆర్ఐలు మల్లేశం, దామోదర్, రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు, రామగుండం సీఐ కృష్ణ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సీసీఎస్ సిబ్బంది, వివిధ విభాగాల సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, ప్రత్యేక బృందాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

**సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపు**

**సింగరేణి భవన్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు**



**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఇంధన అవసరాలను సమర్థవంతంగా తీర్చడం ద్వారా రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధిలో సింగరేణి తనవంతు కీలక పాత్ర పోషించాలని సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నందున, థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును తగినంతగా సరఫరా చేస్తూ రాష్ట్ర ఇంధన భద్రతకు సింగరేణి మరింతగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం సింగరేణి భవన్‌లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు దేశ పురోభివృద్ధిలో ప్రతీ ఉద్యోగి తనవంతు బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణికి ప్రత్యేక స్థానం ఉందని సీఎండీ తెలిపారు. సంస్థ అభివృద్ధి, రాష్ట్ర ప్రయోజనాలు, దేశ పురోగతిని దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సింగరేణి సాధిస్తున్న విజయాల్లో కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకుల అందరి భాగస్వామ్యం ఉందని పేర్కొంటూ, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడీ(కోల్ మూవ్ మెంట్ ) బి.వెంకన్న , జీఎం(కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లిలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**దండేపల్లి, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, నారికేళ సమర్పణ అనంతరం సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. భక్తులకు, గ్రామస్థులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వేమనూరి లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు నూతన శ్రీకాంత్‌చారి, గౌరవ సలహాదారు దర్శనాల గంగారం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండి రవి, నాయకులు మోదం పురం వెంకటేష్, మేడారం లక్ష్మీకాంతం, వేమనూరి లచ్చన్నచారి, కట్ట శ్రీధర్, వేమునూరి సత్యనారాయణచారి, తుపాకుల లక్ష్మీనారాయణ, చొప్పదండి లక్ష్మీనారాయణ, మేడారం శంకర్, మేడారం కృష్ణమూర్తి, బిమోజ కరుణాచారి, వేమునూరి రవీందర్, బత్తుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

**జిల్లా అధ్యక్షుడు గంగాధర్**



**జన్నారం, సెప్టెంబర్17(ప్రజాజ్యోతి)** విశ్వ బ్రాహ్మణుల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ కోరారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం రోజున మండల కేంద్రంలోని వాసవినగర్ లో వినాయక మండపం వద్ద గురువారం మధ్యాహ్నం భగవాన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణులంతా ఆర్థికంగా వెనుకబడ్డారన్నారు కావున ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండి సమస్యలు సాధించుకోవడానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ బక్కయ్య, ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్, గిర్దావర్ వెంకటేశం, ఉపసర్పంచి అప్పాల జలపతి, పలువురు పుర ప్రముఖులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్, పూజారి నందయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాముల వెంకటేష్, జిల్లా కార్యదర్శి రామచంద్రం, మండల కార్యదర్శి బందోజు లక్ష్మీ నరసయ్య, నాయకులు కట్ట వెంకటేష్, మన్మథ చారి రాగుల చారి, ఉప్పు శ్రీనివాస్, పూజారి నందయ్య అలియాస్ కల్వకోట నారాయణ, ఎస్. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**జన్నారం,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి)**జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందు నాయక్ ఆధ్వర్యంలో గురువారం రోజున తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులందరికీ ఈ చారిత్రక సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నందు నాయక్ మాట్లాడుతూ తరతరాల అణిచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని అన్నారు. నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని,అస్తిత్వం,



ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్పటికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలించిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా కుంకుమ పూజ మహోత్సవం



**మంచిర్యాలరూరల్ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)**వినాయక చవితిని పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపంలో గురువారం కుంకుమ పూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ దంపతులతో పాటు మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పూజలో పాల్గొని లంబోదరుడికి కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా వేద పండితులు కుంకుమ పూజ మహత్యాన్ని భక్తులకు వివరించారు. గణేష్ నవరాత్రుల్లో కుంకుమ పూజ నిర్వహించడం ద్వారా సకల శుభాలు, అష్టైశ్వర్యాలు,అఖండ సౌభాగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసమని తెలిపారు.గణనాథుని నామస్మరణ చేస్తూ కుంకుమ సమర్పించి పూజించడం ద్వారా విఘ్నాలు తొలగుతాయని, గణేష్ నవరాత్రుల్లో ఈ పూజకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పూజారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పోటు మనోహర్ రెడ్డి,శ్రావణ్,ప్రిన్సిపాల్ అరెల్లి అనిత,అధ్యాపకులు మానస,దివ్య శ్రావణి విజయ,చైతన్య,మహిళా భక్తురాళ్లు,కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలి

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలని గురువారం మంచిర్యాల జిల్లా శ్రీరాం పూర్ ఏరియా లోని ఆర్ కే -5 గని పైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాల గుర్తింపు రెండు సంవత్సరాల కాల పరిమితి అయిపోయినందున, సింగరేణి లోని రిజిస్టర్ కార్మిక సంఘాలన్ని టిని కార్మికుల సమస్యలపై మాట్లాడేందుకు సేఫ్టీ కమిటీ, మైన్స్, కమిటీ తదితర కమిటీలలో యజమాన్యం అన్ని సంఘాలను ఆహ్వానించాలని సంబంధిత ఆర్ కే -5 గని భద్రతా అధికారి (సేఫ్టీ ఆఫీసర్ ) రామదాస్ కు గని పిట్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. సింగరేణిలో 2023 డిసెంబర్, 27న రెండు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగాయని, గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు 9 నెలల ఆలస్యంతో లెటర్ తీసుకోవడం వల్ల ఈ తొమ్మిది నెలల కాలం గడిచిపోయిందని అందుకే సింగరేణిలోని కార్మికుల సమస్యలు పేరుకుపోతున్న సందర్భంగా సింగరేణి యాజమాన్యం వెంటనే గుర్తింపు కాలపరిమితి అయిపోయినందున



అన్ని రిజిస్టర్ కార్మిక సంఘాలను ఆహ్వానించి చర్చించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు, లేనిపక్షంలో కార్మిక సంఘాలను కార్మికులను ఐక్యం చేసి కమిటీలు జరిగే సమయాలలో నిరసనలు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ నాయకుడు మిడివెల్లి శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి చిగురు లక్ష్మణ్, బట్టు సురేందర్, పోతూ వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు

# జన్నారంలో మహిళలకు హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీ శిక్షణ ప్రారంభం



**జన్నారం,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి)** గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ఈ.డి.ఐ.ఐ ఆధ్వర్యంలో ఎం ఎస్ డి పి-158 హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీ శిక్షణ కార్యక్రమం జన్నారంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం లలిత మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీలో నైపుణ్యం సాధించాలని సూచించారు. శిక్షణ అనంతరం స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పొందాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ డి ఐ ఐ ప్రాజెక్ట్ ఆఫీసర్ బుక్యా దేవేందర్ మాట్లాడుతూ మహిళలకు కేవలం ధూప్ స్టిక్స్ తయారీపై ప్రాక్టికల్ శిక్షణ మాత్రమే కాకుండా, ఉత్పత్తి నాణ్యత, ప్యాకేజింగ్, మార్కెటింగ్, వ్యాపార అభివృద్ధిపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత మహిళలు స్వయంగా ఉత్పత్తులు తయారు చేసి మార్కెట్లో విక్రయించేందుకు అవసరమైన సాంకేతిక శిక్షణ, హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ అందిస్తామని తెలిపారు.ఈ శిక్షణ ద్వారా మహిళలు కొత్త నైపుణ్యాలు నేర్చుకుని వాటిని ఆదాయ వనరుగా మార్చుకుని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ, ఐకెపి అధికారులు, సి బి ఓ ప్రతినిధులు, సీసీ సునీత, ట్రైనర్ లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు

# ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ స్వతంత్ర దినోత్సవ వేడుకలను సైతం ఫణంగా పెట్టిన రాజకీయ పార్టీలు

బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**తమ స్వార్థ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ ప్రజల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సైతం తాకట్టు పెట్టే స్థాయికి రాజకీయ పార్టీలు దిగజారాయని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినం సందర్భంగా జాతీయ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశమంతా ఆగస్టు 15, 1947కు స్వేచ్ఛ వాయువులు పిలిస్తే 13 నెలల పాటు చిత్రహింసలకు నిజాము నవాబు రజాకార్ల వేధింపులకు గురై ఆపరేషన్ పోలో ద్వారా స్వేచ్ఛ వాయువులు పిలిచిన తెలంగాణ ప్రజల స్వతంత్ర దినోత్సవ వేడుకలను టిఆర్ఎస్ ప్రభుత్వం జాతీయ సమైక్యత దినం పేరుతో గోల్కొండపై జెండా ఎగిరేసి తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను అటకెక్కించిందని ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పేరుతో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు దూరంగా ఉందని రెండు రాజకీయ పార్టీలు మైనార్టీ సంతృప్తీకరణ కోసం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం స్వతంత్ర దినోత్సవ వేడుకలను సైతం తాకట్టు పెట్టాయన్నారు.. బిజెపి కేంద్ర ప్రభుత్వం 2023 నుండి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో అధికంగా నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం లేదని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత గల్లీ గల్లీలో ప్రతి కార్యాలయంలో ప్రతి విద్యా సంస్థలు తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించి తెల్లానంగానా విమోచన కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గమ్మ అశోక్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ స్టేట్ మీడియా ప్యానలిస్ట్ తుల ఆంజనేయులు మంచిర్యాల సీనియర్ నాయకులు పురుషోత్తం రాజు పెద్దపల్లి పురుషోత్తం గోలి రాము కోయ్యాల ఎమాజీ జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటకృష్ణ అక్కల రమేష్ కమలాకర్ రావు జోగుల శ్రీదేవి జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బియ్యాల సతీష్ రావు సోషల్ మీడియా కన్వీనర్ జయరామ్ రావు జోనల్ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజు కుర్రి చక్రవర్తి రంగ శ్రీశైలం.బీసీ మోర్చా అధ్యక్షులు ఆకుల అశోక్ వర్ధన్ ఎస్టి మోర్చా అధ్యక్షులు ప్రేమ్ సింగ్ రాథోడ్ యువమోర్చా అధ్యక్షులు ఏతం శివకృష్ణ మహిళా మోర్చా అధ్యక్షురాలు పచ్చ స్వప్న. జిల్లా కార్యాలయ కార్యదర్శి తోట మల్లికార్జున్ ,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** శ్రీ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కార్యక్రమంలో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంచిర్యాల కార్పొరేషన్ కార్యాలయం రోడ్డులోని, సెవెన్ హిల్స్ ప్రైమర్ స్కూల్ ఎదురుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావును సాదరంగా ఆహ్వానించారు. స్వర్ణకార సంఘం సభ్యులు, భక్తులు, స్థానికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లైఫ్ అండ్ సేఫ్టీతో కూడిన మైనింగ్‌కే ప్రాధాన్యం

రక్షణ ప్రమాణాలను పక్కాగా పాటించాలి

డీడీఎంఎస్ కౌశిక్ సేన్ గుప్త

శ్రీరాంపూర్ ఏరియా సీసీసీ సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఏరియాలో అవగాహన కార్యక్రమం



**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** లైఫ్ అండ్ సేఫ్టీకి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రక్షణతో కూడిన మైనింగ్ విధానాలను అమలు చేయాలని డీడీఎంఎస్ (మెకానికల్) కౌశిక్ సేన్ గుప్త సూచించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో గురువారం ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ సమక్షంలో సీసీసీ సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఏరియాలోని అన్ని గనుల ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, ఇంజనీర్లు, రక్షణ అధికారులు, సూపర్వైజర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైఫ్ అండ్ సేఫ్టీ ప్రధాన అంశంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. మైనింగ్ ప్రారంభం నుంచి కాలానుగుణంగా చోటుచేసుకున్న పరిణామాలు, మైనింగ్‌లో రక్షణకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. రిస్క్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఆవశ్యకతతో పాటు రక్షణతో కూడిన మైనింగ్ విధానాలను ఉదాహరణలతో కూలంకషంగా వివరించారు. ప్రమాదాలు, వాటికి దారితీసే కారణాలు, వాటి నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలు, రక్షణ సూత్రాలు, ఎస్ఓపీ, ఎస్ఓఎం అంశాలపై ఉద్యోగులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ రక్షణ ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. శ్రీరాంపూర్ ఏరియాకు విచ్చేసిన డీడీఎంఎస్ (మెకానికల్) కౌశిక్ సేన్ గుప్తను ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ మొక్క అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జీఎం (సేఫ్టీ) రఘు కుమార్, ఎస్ఓ టు జీఎం కృష్ణ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సీహెచ్. వెంకటేశ్వర్లు, ఏ.వి. రెడ్డి, ఏజెంట్లు శ్రీధర్, రవికుమార్, అన్ని గనుల మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు, ఇంజనీర్లు, రక్షణ అధికారులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ స్వతంత్ర దినోత్సవ వేడుకలను సైతం ఫణంగా పెట్టిన రాజకీయ పార్టీలు

### బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తమ స్వార్థ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ ప్రజల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సైతం తాకట్టు పెట్టే స్థాయికి రాజకీయ పార్టీలు దిగజారాయని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినం సందర్భంగా జాతీయ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశమంతా ఆగస్టు 15, 1947కు స్వేచ్ఛ వాయువులు పిలిస్తే 13 నెలల పాటు చిత్రహింసలకు నిజాము నవాబు రజాకార్ల వేధింపులకు గురై ఆపరేషన్ పోలో ద్వారా స్వేచ్ఛ వాయువులు పిలిచిన తెలంగాణ ప్రజల స్వతంత్ర దినోత్సవ వేడుకలను టిఆర్ఎస్ ప్రభుత్వం జాతీయ సమైక్యత దినం పేరుతో గోల్కొండపై జెండా ఎగిరేసి తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను అటకెక్కించిందని ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పేరుతో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు దూరంగా ఉందని రెండు రాజకీయ పార్టీలు మైనార్టీ సంతృతీకరణ కోసం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం స్వతంత్ర దినోత్సవ వేడుకలను సైతం తాకట్టు పెట్టాయన్నారు.. బిజెపి కేంద్ర ప్రభుత్వం 2023 నుండి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో అధికంగా నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం లేదని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత గల్లీ గల్లీలో ప్రతి కార్యాలయంలో ప్రతి విద్యా సంస్థలు తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించి తెల్లానంగా నా విమోచన కోసం ప్రాణాలు త్యాగం చేసిన



అమరవీరులకు ఘన నివాళులర్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గమ్మ అశోక్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ స్టేట్ మీడియా ప్యానలిస్ట్ తుల ఆంజనేయులు మంచిర్యాల సీనియర్ నాయకులు పురుషోత్తం రాజు పెద్దపల్లి పురుషోత్తం గోలి రాము కోయ్యాల ఎమాజీ జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటకృష్ణ అక్కల రమేష్ కమలాకర్ రావు జోగుల శ్రీదేవి జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బియ్యాల సతీష్ రావు సోషల్ మీడియా కన్వీనర్ జయరామ్ రావు జోనల్ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజు కుర్రి చక్రవర్తి రంగ శ్రీశైలం.బీసీ మోర్చా అధ్యక్షులు ఆకుల అశోక్ వర్ధన్ ఎస్టి మోర్చా అధ్యక్షులు ప్రేమ్ సింగ్ రాథోడ్ యువమోర్చా అధ్యక్షులు ఏతం శివకృష్ణ మహిళా మోర్చా అధ్యక్షురాలు పచ్చ స్వప్న. జిల్లా కార్యాలయ కార్యదర్శి తోట మల్లికార్జున్ ,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీఎన్జీవో హౌసింగ్ కాలనీ నస్పూర్ శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద 3వ రోజు మహా అన్నదానం





**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ నస్పూర్ లో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద అధ్యక్షులు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ మరియు టిజిఈజాక్ మంచిర్యాల జిల్లా చైర్మన్ శ్రీమతి గడియారం పల్లవి శ్రీహరి పుణ్య దంపతుల లచే 3 వ రోజు మహా అన్న దానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీమతి గడియారం పల్లవి శ్రీహరి గారి దంపతులు శ్రీ సిద్ధి వినాయక గణపతి కి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. గడియారం శ్రీహరి గారు మాట్లాడుతూ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కాలనీ నస్పూర్ లో శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు జిల్లా లోని ప్రజలందరికీ ఉండాలని మరియు ఉద్యోగ ఉపాధ్యాయకార్మిక పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం నుంచి రావలసిన పి ఆర్ సి 6 డి ఎ. లు, ఓ పి ఎస్ , ఎన్ ఇ ఎచ్ ఎస్,పెండింగ్ బిల్లులు అన్ని కూడా శ్రీ సిద్ధి వినాయక ఆశీస్సులతో అదే తొందరలోనే రావాలని కోరుకోవడం జరిగినది. మరియు టీఎన్జీవో హౌసింగ్ కాలనీ శ్రీ సిద్ధి వినాయక మండలి లో నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిరోజు మధ్యాహ్నం మహా అన్నదానం మరియు సాయంత్రం అల్పాహారం దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపడం జరిగినది. తదుపరి టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సభ్యులు అందరూ కలిసి శ్రీమతి శ్రీ గడియారం పల్లవి శ్రీహరి పుణ్య దంపతులను ముఖ్య అతిధులు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివిజన్ కార్పొరేటర్ రాచకొండ గోపాలరావు, 11 వ డివిజన్ కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ, టిజిఈజాక్ మంచిర్యాల జిల్లా సెక్రటరీ జనరల్ శ్రీమతి వనజా రెడ్డిల సమక్షంలో ఘనంగా సన్మానం చేయడం జరిగినది. మరియు ముఖ్య అతిథి టిజిఈజాక్ మంచిర్యాల జిల్లా సెక్రటరీ జనరల్ శ్రీమతి వనజా రెడ్డిని సన్మానం చేయడం జరిగినది. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్ గారు టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్ష ,కార్యదర్శులు గుండేటి యోగేశ్వర్ కస్తూరి నాగేశ్వర్ హౌసింగ్ సొసైటీ నాయకులు పుప్పాల హనుమంత రావు పొన్న మల్లయ్య శ్రీపతి బాపురావు,సైశేడ్ల మొండయ్య, బొడ్డు శ్రావణ్ కుమార్ భూముల రామ్మోహన్ తిరుపతి రెడ్డి సునీత ఎన్. సత్యనారాయణ,టి.తిరుపతి ప్రసాద్, రాజేందర్, బెక్కం ఉషన్న, టీఎన్జీవో కాలనీ నాయకులు మహిళలు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవం

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారు ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 79వ హైదరాబాద్ విమోచన దినోత్స వాన్ని గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51వ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందు ఉద్యమకారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమ నాయకులు మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న భారతదేశం అంతటా స్వాతంత్ర్య సంబరాలు, త్రివర్ణ పతాకాలతో ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేసినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయాలని జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చేసిన విజ్ఞప్తులను నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పట్టించుకోలేదన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర దేశంగా కొనసాగించాలనే, లేదా పాకిస్థాన్‌లో విలీనం చేసే దిశగా నిజాం పాలకుడు ప్రయత్నాలు సాగించాడని తెలిపారు. ఒకవైపు



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా వేలాది గ్రామాల్లో ప్రజా పాలనకు పునాదులు పడగా, మరోవైపు రజాకార్ల ఆగడాలతో హైదరాబాద్ సంస్థానం అశాంతికి, అరాచకానికి కేంద్రంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం చేపట్టిన పోలీస్ చర్య అనంతరం నిజాం పాలకుడు లొంగిపోవడంతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం రాచరిక పాలన నుంచి విముక్తి పొంది స్వేచ్ఛా వాయువులు పీల్చుకుందని వివరించారు. భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం, దున్నేవానికే భూమి కావాలని, వెట్టిచాకిరీ రద్దు చేయాలని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటాలను వారు గుర్తుచేశారు. రజాకార్ల దౌర్జన్యాలను, దొరలు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి అమరులైన తెలంగాణ అమర వీరులందరికీ ఈ సందర్భంగా జోహార్లు అర్పించారు. తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన కోసం, సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం మరో ప్రజా ఉద్యమం అవసరమని నాయకులు పేర్కొన్నారు. అనంతరం అందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు సీహెచ్ రామస్వామి, బాపు, ఏ. రాజేశం, రాజన్న గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల వాటా బోనస్ వెంటనే చెల్లించాలి







## కొత్తగూడెంలో సర్ఫేస్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

## ఏబీకేఎంఎస్--బీఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ సంస్థ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) కార్యదర్శి పి. మాధవ నాయక్ డిమాండ్ చేశారు. భగవాన్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ కార్మిక దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా కొత్తగూడెం ప్రాంతంలోని పీవీకే--5 ఇన్‌క్లైన్, కార్పొరేట్ సెంట్రల్ వర్క్‌షాప్, బీఎంఎస్ కార్యాలయం వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీవీకే--5 ఇన్‌క్లైన్ వద్ద ధారావత్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పి. మాధవ నాయక్ మాట్లాడుతూ కార్మికుల శ్రమ, నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యానికి ప్రతీకగా భగవాన్ విశ్వకర్మను స్మరించుకోవడం గర్వకారణమన్నారు. జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సింగరేణి కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే జారీ చేసిన కౌన్సిలింగ్ సర్క్యులర్ ప్రకారం వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా కౌన్సిలింగ్ ప్రక్రియ నిలిచిపోవడం కార్మికులకు అన్యాయం చేయడమేనని అన్నారు. సింగరేణి సంస్థలో పెరుగుతున్న రాజకీయ జోక్యం సంస్థ పరిపాలన, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోందని మాధవ నాయక్ అన్నారు. సంస్థ ఆర్థికంగా మరింత బలపడేందుకు రాజకీయ జోక్యాన్ని తగ్గించడంతో పాటు సింగరేణి సంస్థ వాటాల పునర్వ్యవస్థీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లాభాల వాటా బోనస్‌ను వెంటనే చెల్లించాలని, సర్ఫేస్ కౌన్సిలింగ్‌ను తక్షణమే నిర్వహించాలని కోరుతూ కార్మికులు కార్యక్రమంలో తమ మద్దతును చప్పట్లతో తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్, జి.వి. కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, బి. రాంసింగ్, శైలేష్ కిరణ్, గంధం సతీష్, బి. రాజేష్, ఆత్రేయ, సుధాకర్, దినేష్, బి. భీమ, భూపతి రాజు, వీర కుమార్, సంగం చందర్, నాగప్రసాద్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ జలశక్తి పనుల పరిశీలన



జన్నారం,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి)జన్నారం మండలంలోని చింతగూడ, పొనకల్, ధర్మారం, బాదంపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కేంద్ర జల్ శక్తి శాస్త్రవేత్త రాంబాబు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్మించిన ఊట కుంటలు, సోక్ పిట్లు, కమ్యూనిటీ సోక్ పిట్ పనులను క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, వినియోగం తదితర అంశాలను పరిశీలించారు.గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, పారిశుద్ధ్య నిర్వహణకు ఉపయోగపడేలా చేపడుతున్న పనులను అధికారులు పరిశీలించారు. పనులను పరిశీలించినవారిలో ఏపీడీ శ్రీనివాస్, సీఎల్ఆర్సీ సదానందం,ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ఏపీవో రవీందర్ ఈసీ ప్లాంటేషన్ మేనేజర్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగుల సంక్షేమానికి క్లెయిమ్స్ జీరో పెండెన్సీ సాధించాలి

**జీఎం మునిగంటి శ్రీనివాస్**

**శ్రీరాంపూర్ ఏరియాలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం**

**పీఎఫ్, పెన్షన్ క్లెయిమ్స్‌పై సీఎంపీఎఫ్ అధికారుల అవగాహన**




**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో గురువారం పీఎఫ్, పెన్షన్, క్లెయిమ్స్, అడ్వాన్సులపై సీఎంపీఎఫ్ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పర్సనల్, సంక్షేమ, వెల్ఫేర్ విభాగాల అధికారులు, ఉద్యోగులకు సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ భరత్ కుమార్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా షెడ్యూల్–సి (సి ) గురించి వివరంగా వివరిస్తూ, ఉద్యోగి మృతి చెందిన సందర్భంలో నామినేషన్ లేకపోతే సెటిల్‌మెంట్‌కు సంబంధించిన క్లెయిమ్స్‌ను ఏ విధంగా పొందుపరచాలి, ఎలాంటి ప్రక్రియను అనుసరించాలి అనే అంశాలను వివరించారు. సీఎంపీఎఫ్ ఏర్పాటు, సింగరేణిలో సీఎంపీఎఫ్ సేవలు ప్రారంభమైన విధానం, తద్వారా ఉద్యోగులకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా ఉద్యోగులతో 'ఇంటిగ్రిటీ ప్లెడ్జ్ ఫర్ సిటిజన్స్' ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ సూచించిన సలహాలు, మార్గదర్శకాలను పాటిస్తూ శ్రీరాంపూర్ ఏరియాలో పీఎఫ్, పెన్షన్ క్లెయిమ్స్ జీరో పెండెన్సీ దిశగా కృషి చేయాలని సంక్షేమ అధికారులను జీఎం మునిగంటి శ్రీనివాస్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కృష్ణ ప్రసాద్, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ భరత్ కుమార్, సీఎంపీఎఫ్ ఆర్సీ–2 గోవర్ధన్, సీఎంపీఎఫ్ అధికారులు, ఉద్యోగులు, శ్రీరాంపూర్ ఏరియా సంక్షేమ అధికారులు, సీఎంపీఎఫ్ డీలింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలు



**జన్నారం,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలో విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలను ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ భగవాన్ ఐక్య సంఘం జన్నారం మండల అధ్యక్షులు కదర్ల నరసయ్య ఆధ్వర్యంలో ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూల మాల వేసి తర్వాత ఆ సంఘ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కవ్వాల్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు జై విశ్వకర్మ నినాదాలు చేస్తూ భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు.అలాగే తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింగోజీ శ్రీనివాస్ చారి, గౌరవ అధ్యక్షులు పిలోజు రాజబాబు చారి, కొత్తపెల్లి అశోక్ చారి, కోశాధికారి కొత్త శ్రీనివాస్ చారి,దానోజు శ్రీనివాస్ చారి, ప్రచార కార్యదర్శి వేమునూరు శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సహకారంతో సింగరేణి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం**



**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం సహకారంతో సింగరేణి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో జరిగిన వేడుకలలో ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించి జాతీయ పతాక ఆవిష్కరించిన అనంతరం జీఎం మునిగంటి శ్రీనివాస్తో పాటు అధికారులు, ఉద్యోగులు జాతీయ గీతం జనగణమన ఆలపించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వం కార్యాలయాలతో పాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో ఇవాళ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జీఎం తెలిపారు. ప్రభుత్వం సహకారంతో తాడిచర్ల 2, మణుగూరు డిప్ సైడ్ 2 బ్లాక్ సాధించుకోవటం జరిగింది అన్నారు. ఈ రెండు బ్లాకులతో సంస్థకు కోట్లాది రూపాయల ఆదాయంతో పాటు కొత్తగా వేలది మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి అని తెలిపారు. కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 2 తో పాటు సింగరేణి ప్రాంతంలోని ఇతర బ్లాకులు సైతం ప్రభుత్వ సహకారంతో సింగరేణి దక్కించుకునే అవకాశం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జీఎం కృష్ణ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, సీఎంఓఏఐ ప్రతినిధి పద్మ ఏజీఎం(ఫైనాన్స్) శ్రీధర్, డీజీఎం(పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, డీజీఎం(ఫారెస్ట్) హరినారాయణ, ఆర్కే గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, సివిల్ హెచ్ఓడీ రవికుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ హనుమాన్ గౌడ్ ,డీవై పీఎం క్రాంతి, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**





**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జిల్లాలో జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో తన ఛాంబర్‌లో జ్ఞాన భారతం జిల్లా స్థాయి కో–ఆర్డినేషన్ కమిటీ అధికారులు, విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జ్ఞాన భారతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, అరుదైన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి శాస్త్రీయ పద్ధతుల్లో భద్రపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రంథాలయాలు, విద్యాసంస్థలు, దేవాలయాలు, మఠాలు, పరిశోధనా సంస్థలు, వ్యక్తుల వద్ద ఉన్న చారిత్రక ప్రాధాన్యత కలిగిన గ్రంథాలు, పాత పత్రాలు, తాళపత్ర గ్రంథాలను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో గుర్తించి సేకరించాలన్నారు. ప్రజల వద్ద ఉన్న అరుదైన గ్రంథాలు, పాత పత్రాలు, తాళపత్ర గ్రంథాల సమాచారాన్ని అధికారులకు అందించాలని కోరారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, నాగరికతకు సంబంధించిన గ్రంథాలు, ఇన్‌స్క్రిప్షన్స్, శిలాశాసనాలు, సంబంధిత పత్రాలు ఎవరి వద్ద ఉన్నా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థులకు జ్ఞాన భారతం కార్యక్రమంపై అవగాహన కల్పించి, జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న అరుదైన గ్రంథాలు, చారిత్రక పత్రాలను గుర్తించి సేకరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పురాతన దేవాలయాలు, మసీదులు, చర్చిలలో అందుబాటులో ఉన్న ప్రాచీన గ్రంథాలు, పత్రాల సమాచారాన్ని కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా అందించాలని కోరారు. గుర్తించిన మాన్యుస్క్రిప్ట్‌లు, చారిత్రక పత్రాలను డిజిటలైజేషన్ చేసి భద్రపరచడం ద్వారా జిల్లా చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, సంప్రదాయాలు, స్థానిక వారసత్వానికి సంబంధించిన విలువైన సమాచారాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచవచ్చన్నారు. కేంద్రీకృత డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కేంద్రీకృత ప్రదేశంలో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటేందుకు జ్ఞాన భారతం కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు.ఈ సమావేశంలో జ్ఞాన భారతం జిల్లా స్థాయి కో–ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.కృష్ణమూర్తి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించకపోవడం సిగ్గుచేటు

**బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జిల్లాలో జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించక పోవడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం చెన్నూరు పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో విమోచన దినోత్సవం పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చిన టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కార్యాలయంలో విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని ప్రకటించి, అనంతరం గోల్కొండ కోటపై నామమాత్రంగా కార్యక్రమాలు నిర్వహించిందని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజాపాలన దినోత్సవం' పేరుతో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పక్కన పెట్టడం ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగమేనని ఆయన విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలను విస్మరించడం సరికాదన్నారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వీధి వీధినా ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. చెన్నూరు పాత బస్టాండ్ సమీపంలోని ప్రతాపరుద్ర మందిర్ వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు



గర్రెపల్లి శాంత, వెంకట నరసయ్య, ఏతం శివకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు కాగిత వెంకటేష్, మానికరావు శంకర్, సీనియర్ నాయకులు రాపర్తి వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మగౌడ్, బీజేపీ జిల్లా కార్యదర్శి మంత్రి సురేఖ రామయ్య, ముత్యాల శ్రావణి, ఆడెపు శ్రీనివాస్, ప్రసాద్, గడ్డం మల్లయ్య, తుమ్మ చిరంజీవి, గుజ్జర్ గణేష్ సింగ్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నడిపల్లి లక్ష్మణరావు తదితరులతో పాటు చెన్నూరు పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెజ్జూర్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి.





**బెజ్జూర్ 17 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో గురువారం మండలవిశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జెండాను సంఘం అధ్యక్షులు పురుషోత్తమ చారి ఎగరవేశారు. విశ్వకర్మ విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.అన్నప్రాసాదం కార్యక్రమం నిర్వహించారు అనంతరం వైభవంగా విశ్వకర్మ విగ్రహ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామ్మోహన్ రావు, సీనియర్ అసిస్టెంట్ అచ్యుతరావు. బెజ్జూర్ రంగనాయక దేవాలయ కమిటీ అధ్యక్షులు మహేష్, ఆలయ పూజారి ఎ రోజు శ్రీనివాసచారి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చాకటి బ్రహ్మయ్య చారి. గురజాల బ్రహ్మయ్య చారి. ఏలేశ్వరం శ్రీకాంత్‌చారి. శ్రీరా శీ మోహన్ చారి. ఏలేశ్వరం ప్రభాకర్‌చారి. శ్రీనివాస్ చారి షణ్ముఖ చారి. కమలాకర్ చారి. ఉపేంద్ర చారి, నరేష్ చారి. శ్రీరామ అశోక్ చారి. అనిల్ చారి. శ్రావణ్ చారి. తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో గంజాయి గుట్టురట్టు!

**205 గ్రాముల అనుమానిత గంజాయి స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్**

**ఆదిలాబాద్ ఎక్స్ రోడ్‌లో ఇద్దరి పట్టివేత.. విచారణలో సరఫరా చేయు వ్యక్తి అరెస్ట్**

**సరఫరాదారుడి వద్ద మరో 180 గ్రాములు.. రూ.10,250 విలువైన గంజాయి స్వాధీనం**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ ఆసిఫాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ ఆదేశాలు, పర్యవేక్షణలో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో గంజాయి ముఠా గుట్టురట్టైంది. మొత్తం 205 గ్రాముల అనుమానిత గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

**ఎక్స్ రోడ్‌లో ఇద్దరి పట్టివేత**

సెప్టెంబర్ 16న ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదిలాబాద్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించినట్లు పోలీసులు తెలిపారు.వారిని మాచర్ల అశోక్ (-1), జూని జస్వంత్ సింగ్ (-2)గా గుర్తించారు. అశోక్ వద్ద 11 గ్రాములు, జస్వంత్ సింగ్ వద్ద 14 గ్రాములు.. మొత్తం 25 గ్రాముల అనుమానిత గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**విచారణలో సరఫరాదారు బట్టబయలు**

పట్టుబడిన ఇద్దరిని విచారించడంతో గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి వివరాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు మహారాష్ట్రలోని రాజురా గ్రామానికి చెందిన అరుణ్ రామారావు కుమారే (ఎ-3)ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద నిర్వహించిన తనిఖీల్లో మరో 180 గ్రాముల అనుమానిత గంజాయి లభించినట్లు పోలీసులు వెల్లడించారు. దీంతో ముగ్గురు నిందితుల వద్ద కలిపి 205 గ్రాముల అనుమానిత గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ సుమారు రూ.10,250గా పేర్కొన్నారు.



**ముగ్గురికి రిమాండ్**

నిందితులను అరెస్ట్ చేసిన అనంతరం న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఆసిఫాబాద్ సీఐ ఎన్. రవి తెలిపారు. గంజాయి సరఫరా వెనుక ఉన్న ఇతర వ్యక్తులు, సరఫరా మార్గాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించారు.

**మాదకద్రవ్యాలపై పోలీసుల నిఘా**

జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, నిల్వలు, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు.గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, నిల్వలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# నేడు ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా

## వెదురు వృక్షం.. ప్రకృతికి వరం, మానవాళికి జీవనాధారం ఆళవందార్ వేణు మాధవ్

## వెదురు సాగును ప్రోత్సహించాలి.. కళాకారులకు మార్కెట్ సౌకర్యాలు కల్పించాలి

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రకృతి మనిషికి అందించిన అమూల్యమైన వరాలలో వెదురు ఒకటని ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రజలకు జీవనోపాధి కల్పించడంలో, హస్తకళల అభివృద్ధిలో వెదురు కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. తక్కువ కాలంలో పెరిగే వెదురును 'పేదవాడి కలప', 'పచ్చని బంగారం'గా పిలుస్తారని అన్నారు. వెదురు ప్రాధాన్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18న ప్రపంచ వెదురు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2009 సెప్టెంబర్ 18న బ్యాంకాక్‌లో జరిగిన 8వ ప్రపంచ వెదురు కాంగ్రెస్ సందర్భంగా ప్రపంచ వెదురు దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించారని, వరల్డ్ బాంబూ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ దినోత్సవం ప్రారంభమైందని వివరించారు. వెదురు వనరుల సంరక్షణ, విస్తరణ, సుస్థిర వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం దీని ప్రధాన ఉద్దేశమన్నారు. వెదురు గడ్డి కుటుంబానికి చెందిన మొక్క అని, ప్రపంచవ్యాప్తంగా అనేక రకాల వెదురు జాతులు ఉన్నాయని తెలిపారు. కొన్ని జాతులు అత్యంత వేగంగా పెరుగుతాయని, ఇతర కలప చెట్లతో పోలిస్తే తక్కువ సమయంలోనే వినియోగానికి అనుకూలంగా మారుతాయని చెప్పారు. వెదురు కాండం బలంగా, తేలికగా ఉండటంతో నిర్మాణ రంగం, ఫర్నిచర్, వ్యవసాయ పరికరాలు, బుట్టలు, చాపలు, గృహోపకరణాల తయారీలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారన్నారు. వెదురు వేర్ల వ్యవస్థ నేలను గట్టిగా పట్టుకుని మట్టి కోతను తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. అయితే వెదురు సాగుకు అనుకూలమైన జాతిని ఎంపిక చేయడం, నేల పరిస్థితులు, నీటి లభ్యత, శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించడం అవసరమన్నారు. దేశంలోని అనేక గ్రామీణ ప్రాంతాల్లో వెదురు ప్రజల జీవనోపాధికి ముఖ్య ఆధారంగా ఉందని ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. వెదురు కోత, శుద్ధి, బుట్టలు, చాపలు, ఫర్నిచర్ తదితర ఉత్పత్తుల తయారీ ద్వారా వేలాది కుటుంబాలు ఆదాయం పొందుతున్నాయని చెప్పారు. సంప్రదాయ వెదురు కళాకారులు తమ నైపుణ్యంతో ఎన్నో అందమైన వస్తువులను తయారు చేస్తున్నారని వివరించారు .తెలంగాణలోనూ వెదురు ఆధారిత హస్తకళలకు, గ్రామీణ ఉపాధికి ప్రాధాన్యం ఉందన్నారు. బుట్టలు, గంపలు, తట్టలు, అలంకరణ వస్తువులు గ్రామీణ జీవనంలో భాగంగా ఉన్నాయని తెలిపారు. ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వెదురు ఉత్పత్తులకు కొత్త డిజైన్లు, నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తే కళాకారుల ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో గృహ నిర్మాణం, తాత్కాలిక నిర్మాణాలు, వంతెనలు, పైకప్పులు, అలంకరణ నిర్మాణాల్లో వెదురును ఉపయోగిస్తున్నారని తెలిపారు. శాస్త్రీయ శుద్ధి, రక్షణ పద్ధతులతో వెదురు ఉత్పత్తుల మన్నికను పెంచవచ్చన్నారు. వెదురు ఆధారిత బోర్డులు, ఫ్లోరింగ్, ఫర్నిచర్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల రంగాల్లో పరిశ్రమలకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. వెదురు సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక పరిజ్ఞానం, నీటి సదుపాయాలు, మార్కెట్ అవకాశాలు కల్పించాలని కోరారు. వెదురు ఉత్పత్తులకు సరైన ధర లభించేలా కొనుగోలు వ్యవస్థను బలోపేతం చేయాలని



సూచించారు. అటవీ ప్రాంతాల్లో సహజంగా పెరిగే వెదురు వనరులను విచక్షణారహితంగా నరికివేయకుండా సంరక్షించడంతో పాటు స్థానిక ప్రజలు, గిరిజనులు, వెదురు కళాకారుల హక్కులను గౌరవిస్తూ వనరుల నిర్వహణ చేపట్టాలని అన్నారు.వెదురు రంగ అభివృద్ధికి శాస్త్రీయ పరిశోధన, ఆధునిక సాంకేతికత, శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. వెదురు ఉత్పత్తులను వినియోగించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వెదురు కళాకారులను ప్రోత్సహించడం, సహజ వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆళవందార్ వేణు మాధవ్ స్పష్టం చేశారు

# సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనది

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీపీ ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారతీయ పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయాల్లో విశ్వకర్మను దైవ శిల్పిగా, నిర్మాణకర్తగా గౌరవిస్తారని తెలిపారు. అనేక దివ్య నిర్మాణాలు, ఆయుధాలు, నగరాలు, శిల్పాలను రూపొందించినవారిగా పురాణాల్లో విశ్వకర్మ ప్రస్తావన ఉందన్నారు. భారతీయ శిల్పకళ, వాస్తుకళ, నిర్మాణ నైపుణ్యాల సంప్రదాయానికి విశ్వకర్మ ప్రతీకగా నిలుస్తారన్నారు. విశ్వకర్మ సమాజానికి చెందిన వడ్రంగులు, కమ్మరులు, స్వర్ణకారులు, కంచరులు, శిల్పకారులు తదితర వృత్తిదారులు తమ సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి అవసరమైన వస్తువులు, పనిముట్లు, నిర్మాణాలు, కళాఖండాలను రూపొందిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నిర్మాణ రంగంతో పాటు వివిధ వృత్తులు, కళలు కాలానుగుణంగా ఎంతో అభివృద్ధి చెందాయని, నేటి తరం మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి





అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. సంప్రదాయ కళలు, వృత్తులను పరిరక్షించడంతో పాటు ఆధునిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, పారిశ్రామిక శిక్షణ సంస్థలు తదితర సాంకేతిక, వృత్తి విద్యా సంస్థల ద్వారా అందిస్తున్న శిక్షణా అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో వివిధ వృత్తుల వారి సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న విశ్వకర్మ వృత్తిదారుల పాత్ర అభినందనీయమని అన్నారు. అనంతరం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల



దుర్గాప్రసాద్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు, వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

## మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి
## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను నమ్మొద్దు..
## డీజేలకు అనుమతులు లేవు
## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్రను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, ఐపీఎస్ సూచించారు. మత సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవానికి ప్రతీకగా పండుగలను నిర్వహించుకోవాలని కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ల పరిధిలోని అన్ని మతాల పెద్దలు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో శాంతి సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, సోదరభావం, పరస్పర గౌరవం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా యువతకు శాంతి, సంయమనం, పరస్పర గౌరవంపై మతపెద్దలు, సమాజ పెద్దలు అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా చిన్నపాటి సంఘటన లేదా వివాదం తలెత్తితే ఆవేశానికి లోనై ఎక్కువ మందిని సమీకరించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సమస్యలను ఎవరూ స్వయంగా పరిష్కరించేందుకు ప్రయత్నించవద్దని స్పష్టం చేశారు. గణపతి విగ్రహాల ఏర్పాటు ప్రాంతాల్లో సమస్యలు ఉన్నా, నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి ట్రాఫిక్, రహదారులు,




నిమజ్జన సమయం, విగ్రహాల సంఖ్య తదితర అంశాల్లో ఇబ్బందులు ఉన్నా ముందుగానే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా అన్ని మతాల విశ్వాసాలు, ప్రార్థనా స్థలాలు, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సంయమనంతో వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా శోభాయాత్ర మసీదులు, ఇతర ప్రార్థనా స్థలాలు లేదా ముస్లిం జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల మీదుగా వెళ్లే సమయంలో స్థానిక మతపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తుగా సమన్వయం చేసుకోవాలని సూచించారు. నమాజ్ సమయాలు, శోభాయాత్ర మార్గాలకు సంబంధించి ప్రత్యేక అంశాలు ఉంటే ముందుగానే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, నినాదాలు చేసినా లేదా సోషల్ మీడియాలో వివాదాస్పద, అసత్య సమాచారాన్ని ప్రచారం చేసినా వెంటనే స్పందించకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కమిషనర్ సూచించారు. ఆవేశపూరిత ప్రతిస్పందనలతో చిన్న సమస్య పెద్ద వివాదంగా మారే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని తెలిపారు. గణపతి



ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించడం పోలీస్ శాఖ ఒక్కదాని బాధ్యత కాదని, అన్ని మతాల పెద్దలు, ఉత్సవ కమిటీలు, ప్రజలు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే శాంతి, మత సామరస్యం, సోదరభావం కొనసాగుతాయని అన్నారు.

**డీజేలకు అనుమతులు లేవు................**

నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ఉత్సవాలకు సంబంధించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఉత్సవాలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని సిపి కోరారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, బెల్లంపల్లి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రావు, ఎస్ఐలు మనోహర్, రాజేందర్, చంద్రశేఖర్, సంధ్యారాణి, శ్రీలత, వివిధ మతాల పెద్దలు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రికి నైనీ బొగ్గు సరఫరా పెంపుపై సింగరేణి ఫోకస్

## రోజుకు 10 వేల నుంచి 14 వేల టన్నులకు రవాణా పెంపు లక్ష్యం
## సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి కీలక ఆదేశాలు

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాను పెంచేందుకు సింగరేణి కాలరీస్ కంపెనీ ఉత్పత్తి, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలోని అతిపెద్ద జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రం యాదాద్రికి ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి సరఫరాను మరింత పెంచాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం నైనీ నుంచి రోజుకు సగటున 2,100 టన్నుల బొగ్గు రవాణా జరుగుతుండగా, దీనిని దశలవారీగా రోజుకు 10 వేల నుంచి 14 వేల టన్నుల స్థాయికి పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ఇంధన అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాను మరింత పెంచాలని సీఎండీ స్పష్టం చేశారు. సింగరేణి డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్), ఒడిశాలోని నైనీ ఏరియా జీఎంతో నైనీ గని బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, రవాణా పరిస్థితులపై సమీక్షను గురువారం నిర్వహించారు. యాదాద్రి విద్యుత్ కేంద్రానికి నైనీ బొగ్గు సరఫరా పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, రవాణాలో ఎదురవుతున్న అవరోధాలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని సీఎండీ ఆదేశించారు. నైనీ గని వద్ద రవాణాకు అవసరమైన మేర బొగ్గు నిల్వలు అందుబాటులో ఉన్నాయని నైనీ జీఎం బైద్య వివరించారు. స్థానిక పరిస్థితుల కారణంగా ప్రస్తుతం రాత్రి వేళల్లో లారీల ద్వారా బొగ్గును రైల్వే సైడింగ్‌లకు తరలిస్తున్నట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న బొగ్గును సాధ్యమైనంత వేగంగా రైల్వే సైడింగ్‌లకు తరలించేందుకు లారీల సంఖ్యను పెంచాలని సీఎండీ సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర జెన్‌కోతో సమన్వయం చేసుకోవాలని, ప్రస్తుతం ఉన్న రవాణా ఏర్పాట్లు సరిపోని పక్షంలో అవసరమైన మేరకు కొత్త రవాణా కాంట్రాక్టులు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణాను రోజుకు 10 వేల నుంచి 14 వేల టన్నుల స్థాయికి తీసుకెళ్లేందుకు అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని సీఎండీ సూచించారు. ఒడిశాలోని అంగూల్ జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని రోడ్డు మార్గంలో బొగ్గు తరలింపునకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. రైల్వే సైడింగ్ వద్ద అవసరమైన రైల్వే రేకులు అందుబాటులో ఉండేలా చూడటంతో పాటు రవాణా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఈడీ (కోల్ మూవ్‌మెంట్)కు సూచించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి నైనీ నుంచి బొగ్గు సరఫరా




పెంపునకు సంబంధిత విభాగాలన్నీ సమన్వయంతో పనిచేయాలని సీఎండీ ఆదేశించారు. విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత ఏర్పడకుండా ప్రతి ఒక్కరూ పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పీ అండ్ పీ), గౌతమ్ పోట్రు (పర్సనల్, ఫైనాన్స్), ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, జీఎం (కో-ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బెజ్జూర్ ఎస్సై గారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన సర్పంచ్,పాలక వర్గ సభ్యులు



**బెజ్జూర్ 17 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**గ్రామ పంచాయతీ సర్పంచ్ దుర్గం సరోజ మరియు పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో నూతన ఎస్సై విజయ్ కు శుభాకాంక్షలు తెలియజేసి సాలువతో సత్కరించారు.... ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సామల తిరుపతి, గుమ్ముల శ్రీనివాస్,కోట రాజన్న,జాకీర్ హుస్సేన్, నాయకులు రంగు సురేష్,జంగిటి మల్లేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.....

## విద్యార్థులకు యూనిఫాం దుస్తులు పంపిణీ ......



**బెజ్జూర్ సెప్టెంబర్17(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం దుస్తులను పిల్లలకు పంపిణీ చేసిన సర్పంచ్ దుర్గం సరోజ ,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎంఈఓ సునీత .వార్డు సభ్యులు, నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు....

## ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు.



**బెజ్జూర్ 17సెప్టెంబర్(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో గురువారం భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాడి తిరుపతి, మాజీ అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ ,నాయకులు మెస్రం రాజారాం, బెన్ని శ్యాంసుందర్ ,సంతోష్ ఏలేశ్వరం రమేష్ ,నెల్లి మహేష్ తంగేడుపల్లి నీలేష్, విశ్వంత్ గౌడ్, సామల తిరుపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికలపై హైకోర్టులో విచారణ వాయిదా




**మంచిర్యాల, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కోరుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై కోర్టులో సుదీర్ఘంగా వాదనలు కొనసాగినట్లు సమాచారం.విచారణ సందర్భంగా అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ, ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలను సమర్పించేందుకు కొంత సమయం కావాలని న్యాయస్థానాన్ని కోరినట్లు తెలుస్తోంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తరపున తమ వాదనలను కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.టీబీజీకేఎస్ తరపున పిటిషన్‌లో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాల్సిన అవసరాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. గతంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించిన అనంతరం ప్రస్తుతం ఎన్నికలు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రక్రియ చేపట్టాలని పిటిషన్‌లో కోరినట్లు తెలుస్తోంది. విచారణ అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసినట్లు సమాచారం. తదుపరి విచారణలో సింగరేణి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## సూక్ష్మజీవుల అద్భుత ప్రపంచంపై విద్యార్థులకు అవగాహన




**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు సూక్ష్మజీవుల అద్భుత ప్రపంచం, మానవ జీవితం, ఆరోగ్యం, వ్యవసాయం పరిశ్రమలు, పర్యావరణ పరిరక్షణలో వాటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు సూక్ష్మజీవుల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సునీత, వైస్ ప్రిన్సిపాల్ వహీదా మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మైక్రోబయాలజీ విభాగానికి చెందిన ఎ. అరుంధతి సమన్వయం చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల సూక్ష్మజీవులు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, హానికర ప్రభావాలు, మానవ ఆరోగ్యంపై వాటి ప్రభావం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో సూక్ష్మజీవులు పోషించే కీలక పాత్రను వివరించారు. వ్యవసాయ రంగంలో నేల సారాన్ని పెంపొందించడం, పరిశ్రమల్లో వివిధ ఉత్పత్తుల తయారీ, మానవ జీవితంలో ఉపయోగకరమైన సూక్ష్మజీవుల ప్రాధాన్యత వంటి అంశాలపై సమాచారపూర్వకమైన ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## నైనీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో బదిలీ/డిప్యూటేషన్‌పై పనిచేసేందుకు ..

**పట్టభద్ర అర్హత కలిగిన సింగరేణి జనరల్ అసిస్టెంట్ ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం**

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఒడిశా రాష్ట్రంలోని అంగుల్‌లో గల నైనీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో బదిలీ/ డిప్యూటేషన్‌పై పనిచేయడానికి సుముఖంగా ఉన్న పట్టభద్రుల అర్హత కలిగిన సుముఖంగా ఉన్న జనరల్ అసిస్టెంట్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ సింగరేణి జీఎం (ఐఆర్ అండ్ పీఎం) కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 16న ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ విషయానికి సంబంధించి ఒడిశా రాష్ట్రంలోని అంగుల్‌లో ఉన్న నైనీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో అనుసంధానంగా బదిలీ/డిప్యూటేషన్‌పై పనిచేయడానికి సుముఖంగా ఉన్న పట్టభద్రుల అర్హత కలిగిన జనరల్ అసిస్టెంట్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానించినట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. పరిపాలనా కారణాల దృష్ట్యా ఇందులో భాగంగా అంగుల్‌లోని నైనీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుకు బదిలీ/డిప్యూటేషన్ నిమిత్తం పట్టభద్రుల అర్హత కలిగిన, ఇష్టపూర్వకంగా దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను 30,సెప్టెంబర్, 2026 లోపు జీఎం (పర్సనల్), ఐఆర్ అండ్ పీఎం కార్యాలయానికి పంపించాలని జి.ఎం .సూచించారు. అలాగే ఐఆర్, అసిస్టెంట్ అధికారి నుంచి జారీ చేయబడిన ఫార్మాట్‌లో దరఖాస్తులను పొందేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని ప్రాంతాల నుంచి పట్టభద్రుల అర్హత కలిగిన, పనిచేయడానికి ఇష్టపడే జనరల్ అసిస్టెంట్ల పేర్లతో కూడిన జాబితాను తయారు చేసి, ఒక ప్యానల్ జాబితాను రూపొందించనున్నట్లు తెలిపారు. క్రమశిక్షణా చర్యలు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. అన్ని గనులు, విభాగాల్లో నోటీసు బోర్డులపై ఈ సర్క్యులర్‌ను ప్రదర్శించడం ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఉత్తర్వులు సంబంధిత అధికారుల ఆమోదంతో జారీ చేయబడినట్లు తెలిపారు.

## ఇంధని రహదారిపై గుంతల గండం

**వర్షం వస్తే ప్రమాదాలకు దారితీస్తున్న వైనం**

**మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్‌కు సీపీఎం వినతి**

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ ఇంధని ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని సీపీఎం జిల్లా కమిటీ పేర్కొంది. జాతీయ రహదారి నుంచి షాహపూర్, తెకమండ, ఖాండి, నవేగావ్, ఘాట్ చిన్నగాం మీదుగా ఇంధని వరకు ఉన్న బీటీ రహదారి మహారాష్ట్రకు లింక్‌రోడ్డుగా ఉండటంతో నిత్యం భారీగా రాకపోకలు సాగుతుంటాయి. అయితే చాలాకాలంగా మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డంతా పెద్ద గుంతలు ఏర్పడ్డాయని తెలిపింది.వర్షాలు కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచి వాటి లోతు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసింది. రాత్రివేళ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని పేర్కొంది. గుంతలను తప్పించే క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొనే ప్రమాదం కూడా ఉందని తెలిపింది. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పుర్డం దినకర్, కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# లైఫ్ అండ్ సేఫ్టీతో కూడిన మైనింగ్‌కే ప్రాధాన్యం

**రక్షణ ప్రమాణాలను పక్కాగా పాటించాలి డీడీఎంఎస్ కౌశిక్ సేన్ గుప్త**

**శ్రీరాంపూర్ ఏరియా సీసీసీ సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఏరియాలో అవగాహన కార్యక్రమం**

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** లైఫ్ అండ్ సేఫ్టీకి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రక్షణతో కూడిన మైనింగ్ విధానాలను అమలు చేయాలని డీడీఎంఎస్ (మెకానికల్) కౌశిక్ సేన్ గుప్త సూచించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో గురువారం ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ సమక్షంలో సీసీసీ సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఏరియాలోని అన్ని గనుల ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, ఇంజనీర్లు, రక్షణ అధికారులు, సూపర్వైజర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైఫ్ అండ్ సేఫ్టీ ప్రధాన అంశంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. మైనింగ్ ప్రారంభం నుంచి కాలానుగుణంగా చోటుచేసుకున్న పరిణామాలు, మైనింగ్‌లో రక్షణకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. రిస్క్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఆవశ్యకతతో పాటు రక్షణతో కూడిన మైనింగ్ విధానాలను ఉదాహరణలతో కూలంకషంగా వివరించారు. ప్రమాదాలు, వాటికి దారితీసే కారణాలు, వాటి నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలు, రక్షణ సూత్రాలు, ఎస్ఓపీ, ఎస్ఓఎం అంశాలపై ఉద్యోగులకు పూర్తిస్థాయి



అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ రక్షణ ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. శ్రీరాంపూర్ ఏరియాకు విచ్చేసిన డీడీఎంఎస్ (మెకానికల్) కౌశిక్ సేన్ గుప్తను ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ మొక్క అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జీఎం (సేఫ్టీ) రఘు కుమార్, ఎస్ఓ టు జీఎం కృష్ణ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సీహెచ్. వెంకటేశ్వర్లు, ఏ.వి. రెడ్డి, ఏజెంట్లు శ్రీధర్, రవికుమార్, అన్ని గనుల మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు, ఇంజనీర్లు, రక్షణ అధికారులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో దశ వాక్-ఇన్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్‌రావు**

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ ఐటీఐలు, ప్రైవేట్ ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో సెప్టెంబర్--2026 సెషన్‌కు నాల్గవ దశ వాక్-ఇన్ అడ్మిషన్లను నిర్వహించనున్నట్లు మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్‌రావు గురువారం తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. అడ్మిషన్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండటంతో పాటు అభ్యర్థికి కనీసం 14 సంవత్సరాల వయస్సు ఉండాలని తెలిపారు. వాక్-ఇన్ ద్వారా ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం తప్పనిసరి అని సూచించారు. ఇందుకోసం వెబ్‌సైట్‌ను? సందర్శించాలని తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండో, మూడో దశల్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, వారు నేరుగా వాక్-ఇన్ ద్వారా ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులని పేర్కొన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలు, ఏటీసీలకు నేరుగా హాజరై సీటు పొందవచ్చన్నారు. ఖాళీ సీట్ల వివరాలను ప్రతిరోజూ ఉదయం వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తారని తెలిపారు. ఒకసారి ఏదైనా కోర్సు లేదా ట్రేడ్‌లో ప్రవేశం పొందిన తర్వాత కోర్సు లేదా ట్రేడ్ మార్చుకునే అవకాశం ఉండదన్నారు. సీట్ల కేటాయింపు కామన్ మెరిట్, దరఖాస్తు మెరిట్ ఆధారంగా జరుగుతుందని వివరించారు. ఫ్రెష్ అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలను స్కాన్ చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. వాక్-ఇన్ అడ్మిషన్లు సెప్టెంబర్ 17 నుంచి 22వ తేదీ వరకు జరుగుతాయని,




ప్రతిరోజూ ఉదయం 11 గంటలలోపు రిపోర్ట్ కావాలని తెలిపారు. నిరుద్యోగ యువత నైపుణ్య శిక్షణ పొందడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్‌రావు సూచించారు. "నైపుణ్యం నేర్చుకోండి--ఉపాధి పొందండి--ఆత్మగౌరవాన్ని పెంపొందించుకోండి" అనే సందేశంతో యువతకు అందుబాటులో ఉన్న ఏటీసీ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంచిర్యాల ప్రాంత విద్యార్థులు, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని అవసరమైన ధ్రువపత్రాలతో వాక్-ఇన్ అడ్మిషన్లకు హాజరుకావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ-ఏటిసి ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని సూచించారు.

# అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్ట్!

**ఖైరగావ్ చోరీ కేసు ఛేదించిన ఆసిఫాబాద్ పోలీసులు**

**మూడు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు.. కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్‌లో ముఠా పట్టివేత**

**10.3 తులాల బంగారం, 30 తులాల వెండి, కారు స్వాధీనం**





**ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి** జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా ముఠాకు ఆసిఫాబాద్ పోలీసులు చెక్ పెట్టారు. రెబ్బెన మండలం ఖైరగావ్‌లో జరిగిన చోరీ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు మూడు ప్రత్యేక బృందాలతో ముమ్మర దర్యాప్తు చేపట్టి నలుగురు నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి చోరీ సొత్తుతో పాటు నేరానికి ఉపయోగించిన కారును, తాళాలు పగులగొట్టే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ బి. అశోక్, రెబ్బెన సీఐ ఎం. సంజయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఈ నెల 7న ఖైరగావ్‌లో జరిగిన ఇంటి దొంగతనం కేసుపై దర్యాప్తు ముమ్మరం చేశారు.

**రెక్కీ.. తాళం పగులగొట్టి చోరీ**

బంధువు మృతి కారణంగా ఇంటి యజమానులు తాండూర్‌కు వెళ్లి ఇంటికి తాళం వేసిన విషయాన్ని గమనించిన నిందితులు ముందుగానే రెక్కీ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఇల్లు ఖాళీగా ఉన్న సమయంలో తాళం పగులగొట్టి ఇంట్లోని విలువైన వస్తువులను అపహరించినట్లు వెల్లడించారు.

**ఎక్స్ రోడ్‌లో పోలీసులకు చిక్కిన ముఠా**

దర్యాప్తులో భాగంగా కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన స్విఫ్ట్ డిజైర్ కారును తనిఖీ చేయగా బంగారం, వెండి, తాళాలు పగులగొట్టేందుకు ఉపయోగించే సామగ్రి లభించింది. కారులో ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా తాండూర్, ఖైరగావ్, జాకులపల్లి, రెబ్బెన ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.

**నలుగురు నిందితులు**

పోలీసులు పట్టుకున్న వారిని ఊపట్ల ప్రణయ్ (30), మంచెర్ల సతీష్ కుమార్ (29), రాజేశం (32), శాలిగామ కృష్ణ (32)గా గుర్తించారు. వీరంతా తాండూర్ ప్రాంతానికి చెందినవారిగా పోలీసులు తెలిపారు.

**చోరీ సొత్తు స్వాధీనం**

నిందితుల నుంచి 10.3 తులాల బంగారం, 30 తులాల వెండి, నాలుగు మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు, తాళాలు పగులగొట్టేందుకు ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

**పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు**

కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన డీఎస్పీ బి. అశోక్, రెబ్బెన సీఐ ఎం. సంజయ్, ఎస్ఐ వెంకట కృష్ణ, హెచ్‌సీ రవి కుమార్, పీసీలు నౌషాద్, వెంకటేష్‌లను జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ అభినందించారు. జిల్లాలో దొంగతనాలు, నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

## మోదీ జన్మదిన వేడుకలు.. ఆశీర్వాద దీపం

**మోదీ ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బ్రహ్మణవాడ హనుమాన్ మందిరం ఎదుట 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం నిర్వహించారు. తెలికం అడ్వైజరీ కమిటీ రాష్ట్ర సభ్యుడు, బీజేపీ సీనియర్ నాయకుడు కాంద్రే విశాల్ ఆధ్వర్యంలో మోదీ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంద్రే విశాల్ సతీమణి దుర్గా ఖాంద్రే, తల్లి చంద్రకళా ఖాంద్రే, వాడవాసులు సుజాత ధండనాయకులు, హిందూ సమాజ్ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ దేశ్‌ముఖ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## 22ఏ భూములపై తప్పుడు ప్రచారం

**ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదు: ఏబీ శ్రీనివాస్**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లో వాస్తవాలతో తిప్పికొడతామని టీపీసీసీ స్పోక్స్ పర్సన్ కోఆర్డినేటర్ ఏబీ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజక వర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న 22ఏ నిషేధిత భూముల సమస్యలను పరిష్కరించి నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదన్నారు. ధరణి వ్యవస్థలోని లోపాలను సరిచేస్తూ రైతులు, పేదల భూ హక్కులను పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో నిరుద్యోగులకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని శ్రీనివాస్ ఆరోపించారు. కేసీఆర్ కుటుంబానికే అధికారంలో కీలక పదవులు దక్కాయని విమర్శించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రైతుల హక్కులు, పేదల భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలకు వాస్తవాలతో వివరిస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, సుద్దాల శ్రీనివాస్, రాపర్తి మురళి, ఇమ్రాన్, ఆసిన్‌రెడ్డి, కట్కూర్ భీంరావు, పి. సుధాకర్, మారుతి పటేల్, శంకర్, తిరుపతి, నారాయణ, ఖలీమ్, రాము, కృష్ణ, సాయి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల బదిలీలపై సమగ్ర విచారణ జరిపించాలి

**టీచర్ల బదిలీల అనుమానాలను నివృత్తి చేయాలి**

**ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్**



**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** టీచర్ల బదిలీల పై ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మంచిర్యాల మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ టీచర్ల బదిలీలకు సంబంధించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. బదిలీలకు సంబంధించిన నిబంధనలు, కారణాలు, ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని కోరారు. బదిలీల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు, రాజకీయ జోక్యానికి, నిబంధనల ఉల్లంఘనకు తావులేకుండా సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు ప్రస్తుత బదిలీల ప్రక్రియను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే ఉపాధ్యాయుల కొరత, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల లభ్యత వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. బదిలీల కారణంగా విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. టీచర్ల బదిలీలపై ఉన్న అన్ని అనుమానాలను నివృత్తి చేసి, పూర్తి పారదర్శకతతో ప్రక్రియను కొనసాగించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, పూరెళ్ల నితిష్, చేరాల వంశీ పాల్గొన్నారు.

## మోదీ జన్మదినం.. ఆసిఫాబాద్‌లో 'ఆశీర్వాద దీపం'!

**ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక ప్రార్థనలు**

**బ్రహ్మణవాడ హనుమాన్ మందిరం ఎదుట ఘనంగా కార్యక్రమం**



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బ్రహ్మణవాడ హనుమాన్ మందిరం ఎదుట 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని నిర్వహించారు. మోదీ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలికం అడ్వైజరీ కమిటీ స్టేట్ మెంబర్, బీజేపీ సీనియర్ నాయకుడు కాంద్రే విశాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మోదీ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేసి ఆశీర్వాద దీపాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమంలో కాంద్రే విశాల్ సతీమణి దుర్గా ఖాంద్రే, తల్లి చంద్రకళా ఖాంద్రే, వాడవాసులు సుజాత ధండనాయకులు, హిందూ సమాజ్ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ దేశ్‌ముఖ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# శోభాయాత్ర ప్రశాంతంగా, శోభాయమానంగా జరిగేలా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి

**మంచిర్యాల జోన్ డీసీపీ ఎ.భాస్కర్**

**చెన్నూర్ చెరువు నిమజ్జన ఘాట్‌ను పరిశీలించిన డీసీపీ**



**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** శోభాయాత్ర ప్రశాంతంగా, శోభాయమానంగా జరిగేలా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని మంచిర్యాల జోన్ డీసీపీ ఎ.భాస్కర్ కోరారు. వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను మంచిర్యాల జోన్ డీసీపీ ఎ.భాస్కర్ గురువారం పరిశీలించారు. చెన్నూర్ పట్టణంలో వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే చెన్నూర్ చెరువు ఘాట్‌ను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్‌తో కలిసి గురువాసందర్శించారు. ఈ సందర్భంగా విగ్రహాలు వచ్చే మార్గం, బయటకు వెళ్లే మార్గం, పరిసర ప్రాంతాలు, క్రేన్లు ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా భక్తులు, నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గౌరవ మంత్రి వి.వెంకటస్వామి చేతుల మీదుగా నిమజ్జన ఏర్పాట్లను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక లైటింగ్‌తో పాటు రెండు భారీ క్రేన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినాయక విగ్రహాలను నిర్వాహకులు ముందుగానే వాహనాలపై సురక్షితంగా ఏర్పాటు చేసుకుని తీసుకురావాలని సూచించారు. జిల్లాలో ఈ ఏడాది సుమారు 2,800 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు డీసీపీ తెలిపారు. నిమజ్జనం కోసం మంచిర్యాల, చెన్నూర్, లక్సెట్టిపేట, బెల్లంపల్లి తదితర ప్రధాన ప్రాంతాలతో పాటు గోదావరి వ్యూ పాయింట్, ఇందారం, వివిధ చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మందమర్రి, తాండూర్ తదితర ప్రాంతాల్లోనూ జిల్లా యంత్రాంగం, రక్షక దళాల సహకారంతో భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చిన్నపిల్లలు, మద్యం సేవించిన వ్యక్తులు నీటిలోకి దిగకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని డీసీపీ ఎ.భాస్కర్ కోరారు.

# సామాజిక న్యాయ పోరాటయోధుడు పెరియార్

## మంచిర్యాలలో ఘనంగా పెరియార్ 147వ జయంతి వేడుకలు

**మంచిర్యాల, 17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** భారతదేశ చరిత్రలో వందేళ్ల క్రితమే సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడిగా పెరియార్ రామస్వామి నాయకర్ చిరస్థాయిగా నిలిచిపోతారని వివిధ సంఘాల నాయకులు కొనియాడారు . గురువారం మంచిర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెరియార్ 147వ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కులం పేరుతో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించేందుకు పెరియార్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి జస్టిస్ పార్టీని స్థాపించారని నాయకులు తెలిపారు. బడుగు వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఆయన చేసిన పోరాటాలు చారిత్రాత్మక మని పేర్కొన్నారు. రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పిస్తూ 1950లో తొలి రాజ్యాంగ సవరణ రావడంలోనూ ఆయన ఉద్యమాల ప్రభావం ఉందని తెలిపారు. పెరియార్ చేపట్టిన స్వాభిమాన ఉద్యమాల స్ఫూర్తి తోనే దక్షిణ భారతదేశంలో సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమా లు బలపడ్డాయని అన్నారు. 1967లో అన్నాదురై తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం వెనుక కూడా పెరియార్ ఉద్యమాల ప్రభావం ఉందని పేర్కొన్నారు. బడుగు వర్గాల రాజ్యాధి కార ఆకాంక్షకు పెరియార్ ప్రతిరూపమని తెలిపారు. పెరియార్ అందించిన స్ఫూర్తితో బీసీలు, బడుగు వర్గాలు తమ సామాజిక న్యాయ హక్కుల కోసం రాబోయే రోజుల్లో ఉద్య మించాలని పిలుపునిచ్చారు. బడుగు వర్గాలు కోరుతున్న కులగణనను సమర్థవంతంగా నిర్వహించడం లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విఫలమవుతోందని వారు విమ ర్శించారు. కులగణనను సమర్ధ వంతంగా పూర్తి చేసి జనాభా ప్రాతిపదికన ఆయా వర్గాలకు సామాజిక న్యాయం అందించాల ని పాలకులను డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు దేవి పోచయ్య, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు సమ్మ రాజన్న, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు దేవి సత్యం, మానవ వికాస వేదిక జిల్లా కార్యదర్శి మాడిశెట్టి సత్యనారాయణ, సామాజిక ఉద్యమకారులు మోతె రామదాసు, యుగంధర్ సాయి, వేముల కిరణ్, సాయి కుమార్ గౌడ్, మొగిలి లక్ష్మణ్, షబ్బీర్ పాషా, పాటి రాజు, సురమల్ల రాంచందర్, రావిళ్ల వర్షిత్, మంతెన రాయమల్లు, ఆవిడపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అవమానంపై ఆగ్రహం

## హమారా ప్రసాద్ వ్యాఖ్యలను ఖండిస్తూ ఆసిఫాబాద్‌లో భారీ నిరసన

## ధర్నా, శాంతియుత ర్యాలీ నిర్వహించిన సెంట్రల్ కమిటీ






**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా, ప్రజల్లో తప్పుడు భావనలు కలిగించే విధంగా చేసిన వ్యాఖ్యలపై ఆసిఫాబాద్‌లో నిరసన హోరెత్తింది. హమారా ప్రసాద్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ధర్నా, శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న నిరసనకారులు అంబేద్కర్ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలి**

అంబేద్కర్ రాజ్యాంగ రచనకు సంబంధించి వాస్తవ విరుద్ధమైన ప్రచారం చేస్తూ ఆయన ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని సెంట్రల్ కమిటీ ప్రతినిధులు ఆరోపించారు. ఈ నెల 18న అంబేద్కర్‌పై తప్పుడు కథనాలతో పుస్తకాన్ని విడుదల చేయనున్నట్లు ప్రచారం జరుగుతోందని పేర్కొంటూ, దీనిపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఉద్రిక్తతలకు తావివ్వొద్దు**

అనుచిత వ్యాఖ్యలు, వివాదాస్పద ప్రచారం కారణంగా సామాజిక వర్గాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. హమారా ప్రసాద్‌తో పాటు ఆయన వ్యాఖ్యలకు మద్దతు ఇస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి, తప్పు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

**రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

అంబేద్కర్ ఆలోచనలు, రాజ్యాంగ విలువలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రతినిధులు పేర్కొన్నారు. నిరసన సందర్భంగా అంబేద్కర్‌కు గౌరవం, రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వివాదాస్పద వ్యాఖ్యలపై తమ నిరసనను స్పష్టం చేశారు.

# ఫ్లాష్ న్యూస్.. ఫ్లాష్ న్యూస్..

**సింగరేణిలో ఎన్నికలు వెంటనే నిర్వహించాలి**
**ఎన్నికలకు సిద్ధమంటున్న కార్మిక సంఘాలు**
**గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసింది..**
**అన్ని సంఘాలను సమానంగా చూడాలి**
**సీఎండీ, డైరెక్టర్ (పా)కు ఐదు కార్మిక సంఘాల నాయకుల వినతిపత్రం**





**మంచిర్యాల, 17, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు ప్రాతినిధ్య సంఘం రెండేళ్ల పదవీకాలం సెప్టెంబర్ 9 తో ముగిసిన నేపథ్యంలో గుర్తింపు సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, ఎన్నికలు జరిగే వరకు సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలను సమానంగా పరిగణించాలని వివిధ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టీబీజీకేఎస్, హెచ్‌ఎంఎస్ ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, ఈపీ ఆఫీసర్స్ అసోసియేషన్‌కు చెందిన నాయకులు గురువారం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ (పా) గౌతం పోట్రులను నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్)కు కూడా వినతిపత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు. గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసినందున ప్రస్తుతం సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలకు సమాన అవకాశాలు కల్పించాలని, కార్మికుల సమస్యలను అన్ని సంఘాల ప్రతినిధులతో చర్చించి పరిష్కరించే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని వారు కోరారు. గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు ఏ ఒక్క సంఘానికీ ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వకుండా అన్ని కార్మిక సంఘాలను సమానంగా పరిగణించి చర్చలకు ఆహ్వానించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో అన్ని సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులతో జరిగిన చర్చల్లో ఎన్నికలు జరిగే వరకు అన్ని కార్మిక సంఘాలను సమానంగా పరిగణిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు వివరించారు. అదే సమయంలో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను త్వరితగతిన నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఇ. కృష్ణ, సీఐటీయూ నాయకులు మంద నరసింహారావు, తుమ్మల రాజిరెడ్డి, ఈపీ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కటుకూరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, గుర్తింపు సంఘం కాలపరిమితి ముగియడం, ఎన్నికల నిర్వహణపై కార్మిక సంఘాల నాయకులు వరుసగా యాజమాన్యాన్ని కలిసి వినతిపత్రాలు అందజేయడంతో సింగరేణిలో ఎన్నికల వాతావరణం వేడెక్కినట్లు స్పష్టమవుతోంది. గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయి.. ఎన్నికలకు ఇంకా ఎంత సమయం పడుతుంది అన్నది వేచి చూడాల్సి ఉంది. అయితే తాజా పరిణామాలతో సింగరేణిలోని కార్మిక సంఘాలు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి.

## వీరబ్రహ్మేంద్ర ఆలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి


### ఆయా గ్రామాల నుంచి తరలివచ్చిన విశ్వబ్రాహ్మణులు




**సారంగాపూర్, సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి** మండలంలోని వీరబ్రహ్మేంద్ర ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలను జరుపుకున్నారు. విశ్వకర్మ సమాజ అభివృద్ధి, ఐక్యత కోసం అందరూ కలిసి పనిచేయాలని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తుపాకుల రమణ చారి, తాటికొండ గోవర్ధన్, బీసీ--ఎస్సీ--ఎస్టీ జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి గాదే గోవర్ధన్, రామస్వామి, నారాయణ, రమణ, రాం మోహన్,జగన్‌తో పాటు మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యా సేవలతో 'సత్య అన్న' యాప్‌కు జాతీయ గుర్తింపు



**నిరుద్యోగులకు ఉచిత పీడీఎఫ్ మెటీరియల్, ఆన్‌లైన్ పరీక్షలతో అండ**

**సారంగాపూర్, సెప్టెంబర్ 17, ప్రజాజ్యోతి:**గత ఐదేళ్లుగా ఎలాంటి రుసుము లేకుండా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ఉచిత విద్యా సేవలు అందిస్తూ 'సత్య అన్న' యాప్ దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించింది. ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్-1, 2, 3, 4, జేఎల్, డీఎల్, వీఆర్ఓ, డీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత పీడీఎఫ్ స్టడీ మెటీరియల్‌తో పాటు ఉచిత ఆన్‌లైన్ పరీక్షలను అందిస్తూ ఉద్యోగ సాధనకు సహకరిస్తోంది.ఈ సేవల ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు పోటీ పరీక్షల ప్రేపరేషన్ లో ఉపయోగకరమైన సహకారం అందించిన 'సత్య అన్న' యాప్ దేశవ్యాప్తంగా టాప్-3 స్థానాన్ని సాధించి రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా క్లాస్‌ప్లస్ సంస్థ (ఉత్తరప్రదేశ్ ప్రధాన కార్యాలయం) తరపున అందజేసిన అవార్డును 'సత్య అన్న' యాప్ నిర్వాహకులు అందుకున్నారు.నిరుద్యోగులకు ఉచితంగా విద్యా వనరులు అందిస్తూ, ఉద్యోగ లక్ష్యంతో ముందుకు సాగుతున్న అభ్యర్థులకు అండగా నిలుస్తున్నందుకు పలువురు అభినందనలు తెలిపారు.

## తేజాపూర్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**జెండా ఆవిష్కరించిన సర్పంచ్ భాగ్యరాణి**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి జిల్లా క్రైమ్ రిపోర్టర్ మున్నా** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం తేజాపూర్ గ్రామపంచాయతీ లో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భాగ్యరాణి జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ సోమేశ్వర్‌తో కలిసి ప్రజాపాలన ప్రాధాన్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలపై మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా కృషి చేయడంతోపాటు గ్రామాభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీయూపీఎస్ ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ ఉమాదేవి, ఆయా కమలాబాయి, పంచాయతీ కార్యదర్శి సాయి తేజ, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యే లక్ష్యం

**విద్యను వ్యాపారంగా కాకుండా సేవగా చూడాలి: కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా విలువలతో కూడిన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎస్. ఎం. గార్డెన్‌లో గురువారం తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, ట్రస్మా రాష్ట్ర ప్రతినిధి శివరాత్రి యాదగిరితో కలిసి ఉత్తమ విద్యా సేవలు అందించిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు బెస్ట్ టీచర్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను కేవలం వ్యాపారంగా కాకుండా సేవా దృక్పథంతో నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించేలా ఉపాధ్యాయులు బోధన సాగించాల న్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని పేర్కొన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యా యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమం లో ట్రస్మా ప్రతినిధులు యాదగిరి శేఖర్‌రావు, కిషన్‌రావు, భూషణం, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం





**మంచిర్యాల, 17, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు.అనంతరం మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజలకు మరింత మెరుగైన పాలన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రజాపాలన దినోత్సవం ప్రధాన ఉద్దేశమన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల నగర అభివృద్ధికి మున్సిపల్ కార్పొరేషన్ తరపున నిరంతరం కృషి చేస్తున్నామని మేయర్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ సల్ల రమ్య, మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకానికి వందనం చేసి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

## మోదీ జన్మదినం సందర్భంగా ఆశీర్వాద దీపం వెలిగింపు



**మంచిర్యాల, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గురువారం తన నివాసంలో ఆశీర్వాద దీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రజా సేవలో మరింత శక్తి, బలం, ఆయురారోగ్యాలతో కొనసాగాలని, భగవంతుడు వారికి సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## మొండయ్యకు ఘన సన్మానం

**ఎస్సీ సెల్ బలోపేతానికి కృషి చేయాలి**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా వద్లూరి మొండయ్య నియమితులైన సందర్భంగా గురువారం ఘనంగా సన్మానించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మొండయ్యను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో సెల్వాట్కర్ పేంటు, వాంకిడి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, సీనియర్ నాయకుడు మడుపత్తి సీతారాం, షేక్ అస్పాక్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన మొండయ్యకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు

## ఆయిల్‌పామ్ సాగులో జిల్లా ప్రథమ స్థానం

**ఉత్తమ సేవలకు వ్యవసాయాధికారి వికార్ హమ్మద్ కీ ప్రశంసా పురస్కారం**




**సారంగాపూర్, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సారంగాపూర్ మండలానికి ఆయిల్‌పామ్ సాగులో నిర్మల్ జిల్లాలో ప్రథమ స్థానం దక్కింది. ఈ సందర్భంగా రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించి, సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేసినందుకు సారంగాపూర్ వ్యవసాయ శాఖ అధికారికి ప్రశంసా పురస్కారం అందజేశారు. జిల్లాలో ఈ ఏడాది సారంగాపూర్ మండలంలో 530 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు కోసం రైతుల నుంచి డీడీలు సేకరించడం జరిగింది. ఈ కృషిని గుర్తించిన అధికారులు ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమంలో పురస్కారాన్ని అందించారు. తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశం, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పురస్కారాన్ని అందుకున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి వికార్ హమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ఆయిల్‌పామ్ సాగుతో కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మరింత మంది రైతులను ఈ సాగు వైపు ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు అభినందనలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ గడువును వెంటనే పొగిడించాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ మాదిగ

చేయూత పింఛన్ కు అర్హులై బ్యాంకు ఖాతా లు, ఆదాయ, నివాస కుల ధ్రువీకరణ ఓటర్ ఐడి పత్రలు లేని వారు

పింఛన్ నమోదు తెలియని వారు రాష్ట్ర వ్యాప్తంగా అర్హులై ఉన్న సకాలంలో ఆన్లైన్ చెయలేని:

దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు,చేనేత కార్మికులు,డయాలసిస్ బాధితులు,ఫలేరియా బాధితుల,బీడీ కార్మికులు,ఒంటరి మహిళలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పింఛన్ ఆన్లైన్ గడువును వచ్చేనెల 15వ తేదీ వరకు పెంచాలి:బిబి

లేనిఎడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ముమ్మరం చేస్తామని హెచ్చరించిన సుదర్శన్ మాదిగ:



సెప్టెంబర్17,సిర్పూర్-టి కాన్సెన్సీ క్రస్పాండెంట్ ప్రజాజ్యోతి ప్రతినిధి కబీర్ అహ్మద్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి నియోజక వర్గం సిర్పూర్(టి)లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ మాదిగ చేయూత పింఛన్ దారుల సమస్యలపై జర్నలిస్ట్ మహమ్మద్ కబీర్ అహ్మద్ దృష్టిలో తీసుకు వచ్చి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రస్తావించిన అంశాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పొడిగించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ మాదిగ డిమాండ్ చేశారు.అనంతరం సుదర్శన్ మాదిగ మాట్లాడుతూ... చేయూత పెన్షన్ కు అర్హులై బ్యాంక్ ఖాతాలు ఆదాయ,నివాస,కుల ధృవీకరణ పత్రాలు, ఓటర్ ఐడి లేనివారు, పింఛన్ నమోదు తెలియని వారు, రాష్ట్రవ్యాప్తంగా అర్హులై ఉన్న సకాలంలో ఆన్లైన్ చేయలేనివారు దివ్యాంగులు డయాలసిస్ బాధితులు ఫలేరియా బాధితులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు,బీడీ కార్మికులు, రిటైర్మెంట్ అయినా అంగన్వాడి టీచర్లు,ఆయాలు ఒంటరి మహిళలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉంచుకొని చేయూత పెన్షన్ ఆన్లైన్ గడువును వచ్చేనెల 15వ తేదీ వరకు పెంచి అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ఉన్న ఆన్లైన్ చేయని చేయూత పెన్షన్ లబ్ధిదారులతో కలిసి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమా లను ముమ్మరం చేస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేయూత పింఛన్దారులు పాల్గొన్నారు.

## గుండిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

మాజీ సర్పంచ్ సెండే దత్తుకు ఘన సన్మానం



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గుండి గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ పూజలు, శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సెండే దత్తు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సెండే దత్తును విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు బట్టుపల్లి ప్రవీణ్ చారి, ఉపాధ్యక్షుడు శేషాద్రి, గౌరవ అధ్యక్షుడు బట్టుపల్లి రమేష్ చారి తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వకర్మ జయంతి విశిష్టత, సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్రను సంఘం సభ్యులు వివరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## రాజంపేటలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బుర్రా పోచయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రాముఖ్యతను వివరిస్తూ.. ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, సమర్థవంతంగా అందించడంలో స్థానిక సంస్థలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, వార్డు సభ్యులు బొట్టుపల్లి లావణ్య, జాబిరి కిషోర్, గులాం జావేద్, కుమ్రం వేణు, తిరుసుల్ల నానయ్య, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, బిల్ కలెక్టర్ నాగేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్లరికల్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి

### తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి

### చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డా. జనక్ ప్రసాద్ అన్నారు






మంచిర్యాల,17, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి): సింగరేణిలో క్లరికల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డా. జనక్ ప్రసాద్ అన్నారు. రామగుండం ఏరియా--1 పరిధిలోని స్థానిక ఆర్జీ--1 జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ సెక్రటరీ జబ్బార్ ఆధ్వర్యంలో క్లరికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశానికి డా. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్లరికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న పదోన్నతులు, సర్వీస్ కండిషన్స్, ఇతర ఉద్యోగ సంబంధిత సమస్యలపై సమావేశంలో సవివరంగా చర్చించారు. ముఖ్యంగా సీనియర్ అసిస్టెంట్ గ్రేడ్--సి నుంచి అసిస్టెంట్ సూపరింటెండెంట్ గ్రేడ్--బి పదవికి పదోన్నతి పొందేందుకు ప్రస్తుతం ఉన్న ఏడు సంవత్సరాల అర్హత కాలాన్ని ఐదు సంవత్సరాలకు తగ్గించాలని ఉద్యోగులు డా. జనక్ ప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా క్లరికల్ సిబ్బందికి సంబంధించిన సర్వీస్ కండిషన్స్, పదోన్నతుల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, ఇతర దీర్ఘకాలిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డా. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వారి న్యాయమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పదోన్నతి అర్హత కాలం తగ్గింపు అంశాన్ని కూడా సంబంధిత స్థాయిలో చర్చించి ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, పదోన్నతుల్లో న్యాయం సాధించడం కోసం ఐఎన్టీయూసీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. క్లరికల్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ సదానందం, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, జాయింట్ జనరల్ సెక్రటరీ బత్తుల పోచయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శేషు, జనరల్ మేనేజర్ కార్యాలయ క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

**తేజాపూర్‌లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి జిల్లా క్రైమ్ రిపోర్టర్ మున్నా** స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండలం తేజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీయూ పీఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టల్లోనే వేయాలని నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామ ప్రజలకు స్వచ్ఛత, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని విద్యార్థులు సందేశమిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్యరాణి, మాజీ ఎంపీటీసీ సోమేశ్వర్, ఎంపీయూపీఎస్ ఉపాధ్యాయురాలు. భాగ్య లక్ష్మి.పంచాయతీ సెక్రెటరీ.అంగన్వాడీ టీచర్ ఉమాదేవి, అంగన్వాడీ ఆయా కమలాబాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే ఆర్థిక అక్షరాస్యత అవసరం

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

**ఎల్డీఎం రామ్‌గోపాల్**





**నిర్మల్ జిల్లా ప్రతి నిధి ,సెప్టెంబర్ 17 ,( ప్రజాజ్యోతి ).** విద్యార్థి దశ నుంచే అందరూ ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ అన్నారు. గురువారం బైంసా పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా చిన్ననాటి నుంచి బ్యాంకింగ్ అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒకరు ఆర్థిక అక్షరాస్యతను కలిగి ఉండి, పొదుపును పాటించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో ఎన్నో సైబర్ మోసాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు వీటిపై అవగాహన కలిగి ఉండి సైబర్ మోసాలకు గురికాకుండా ఉండాలన్నారు. విద్యార్థులు తమ తమ ఇళ్లలో సైబర్ మోసాల గురించి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ప్రతి ఒకరు బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 17 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ పట్టణం సోఫీనగర్‌లో విద్యుత్ ఉప కేంద్ర నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను స్థలం, విద్యుత్ ఉపకేంద్ర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మ్యాపులను పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ పరిశీలనలో విద్యుత్ శాఖ ఎస్ ఈ రమేష్, డిఈ నాగరాజు, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ కూనేరు భూమన్న దంపతులు

**నవయుగ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమం**



**సారంగాపూర్, సెప్టెంబర్ 17:** ప్రజాజ్యోతిమండల కేంద్రంలోని జెండాగల్లీ కాలనీలో ఏర్పాటు చేసిన నవయుగ యూత్ గణేశ్ మండపం వద్ద గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సారంగాపూర్ గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న దంపతులు హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవయుగ్ యూత్ సభ్యులు సర్పంచ్ కూనేరు భూమన్న దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న యూత్ సభ్యులను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నవయుగ యూత్ సభ్యులు, కాలనీ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కొలువు దీరిన భారీ గణనాథులు



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండ ల కేంద్రంలో భారీ గణనాథులు కొలువు దీరాయి. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా యువజన సంఘాల ఆధ్వర్యంలో దాదాపు 25 గణనాథులు కొలువు దీరాయి. యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, భక్తి శ్రద్ధలతో ఉత్సవాలలో పాల్గొని వినాయకునికి రోజు ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు.

## కలెక్టరేట్‌లో గణనాథునికి కలెక్టర్ ప్రత్యేక పూజలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 17 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి పూజలు చేసి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పూజారులు కలెక్టర్‌కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రాథోడ్ రమేష్, కార్యాలయ పర్యవేక్షకులు ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ‘ప్రథమ్’ ఫౌండేషన్ ఉచిత శిక్షణ




**బోథ్ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** ఆధ్యాత్మికతకు ఉపాధి మార్గాన్ని జోడిస్తూ బోథ్ మండలం కంగుట్ట గ్రామంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గత నెల రోజులుగా శబరి మాత అఖండ జ్యోతి పూజలు, వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా సాగాయి. అయితే ఉత్సవాలను కేవలం పూజలకే పరిమితం చేయకుండా, నిరుద్యోగ యువతకు భవిష్యత్తు నిచ్చేలా గ్రామపంచాయతీ ప్రత్యేక చొరవ తీసుకుంది.సర్పంచ్ ఆకుల అనిత–రాజేందర్, ఉప సర్పంచ్ కుమ్మరి మల్లయ్యల ఆధ్వర్యంలో ‘ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్’ సౌజన్యంతో నిర్వహించే ఉచిత శిక్షణా కోర్సులపై పూజా మండపాల వద్ద యువతకు అవగాహన కల్పించారు. డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబిలైజర్ పసుల రమేష్ యువతను నేరుగా కలిసి పథక వివరాలను వెల్లడించారు.

**ఉచిత శిక్షణ -- 100% ఉద్యోగ అవకాశం:**

18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులకు 45 రోజుల పాటు హోటల్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో భోజనం, వసతి, దుస్తులు ఉచితంగా అందిస్తారని పేర్కొన్నారు. కోర్సు పూర్తయిన తర్వాత కేంద్ర ప్రభుత్వ ఎస్ డి సి (నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) సర్టిఫికెట్‌తో పాటు 100% ప్లేస్‌మెంట్ (ఉద్యోగ సదుపాయం) కల్పిస్తామని స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం పసుల రమేష్ (ఫోన్: 6303603145, 9959865645) ను సంప్రదించాలని కోరారు ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘ భవనంలో వైభవంగా శ్రీ గణేష సహిత రుద్ర చండీ హవనం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 17 ,( ప్రజాజ్యోతి )నిర్మల్ బ్రాహ్మణ యువజన విభాగం వివైవిఎస్ఎస్ ( వైదిక యజ్ఞ అనుష్ఠాన సంరక్షణ సమితి), బ్రహ్మపురి ఆధ్వర్యంలో నిర్మల్ బ్రాహ్మణ సంఘ భవనం బ్రహ్మపురి నందు శ్రీ వినాయక నవరాత్రులను పురస్కరించుకొని గణేష సప్తాహం లో భాగంగా చండీ ఉపాసకులు గాడిచర్ల గౌతమ శాస్త్రి, గాడిచర్ల రవిచంద్ర శాస్త్రి గార్ల వైదిక నిర్వహణలో శ్రీ గణేష సహిత రుద్ర చండీ హవనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వైదిక కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ సభ్యులు, యువజన సభ్యులు, గాయత్రి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కూచాడి శ్రీహరిరావు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 17 ,( ప్రజాజ్యోతి ).నిర్మల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దినోత్సవ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలపై నాయకులు మాట్లాడారు.ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మలక్ చించోలిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ మండల అధ్యక్షుడు కల్వా నరేష్**



సారంగాపూర్, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మలక్ చించోలి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సారంగాపూర్ మండల అధ్యక్షుడు కల్వా నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మన ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు



ఇచ్చోడ, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి ) ఇచ్చోడ మండల కేంద్రంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు తెహెరే రమేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి పుట్టిన రోజు పురస్కరించు కోని కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్య క్రమం లో హిందు వాహిని, బీజేపీ జిల్లా, మండల నాయకులు హిందు వాహిని యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడాల చరిత్రను ఎవరూ చెరపలేరు

### -- 1952 పహాణీ నిబంధన ఎస్టీ జాబితాలోని అన్ని తెగలకూ వర్తింపజేయాలి

### -- పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వారిపై సమగ్ర విచారణ జరపాలి:

### -- లంబాడా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్

నేరడిగొండ సెప్టెంబర్ 17 ( ప్రజాజ్యోతి): తెలంగాణ గడ్డపై తరతరాలుగా జీవిస్తూ వ్యవసాయం, అటవీ ఆధారిత జీవనంతో కొనసాగుతున్న లంబాడాలను వలసదారులుగా చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని లంబాడా ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ అన్నారు. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.లంబాడాలు ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చారంటూ కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు. ఎస్టీ రిజర్వేషన్లు అమలులోకి రాకముందు నుంచే తమ పూర్వీకులు ఈ ప్రాంతంలో సాగు చేసిన భూములకు సంబంధించిన పహాణీలు, ఇతర భూరికార్డులు ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నాయని తెలిపారు. చారిత్రక ఆధారాలు ఉన్నప్పటికీ లంబాడాల చరిత్రను వలసదారుల చరిత్రగా చిత్రీకరించడం సరికాదన్నారు.లంబాడాల స్థానికతను నిర్ధారించేందుకు 1952 నాటి పహాణీలు, భూరికార్డులను ప్రామాణికంగా పరిగణిస్తున్నట్లయితే, అదే నిబంధనను రాష్ట్ర ఎస్టీ జాబితాలోని అన్ని తెగలకూ సమానంగా వర్తింపజేయాలని జాదవ్ మహేందర్ డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులైనప్పుడు ఒక వర్గానికి ఒక నిబంధన, మరో వర్గానికి మరో నిబంధన ఉండకూడదన్నారు. ఎస్టీ తెగలన్నింటికీ ఒకే విధమైన మార్గదర్శకాలు వర్తించేలా ప్రభుత్వం స్పష్టమైన జీవో జారీ చేయాలని కోరారు.అదేవిధంగా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా తదితర పొరుగు రాష్ట్రాల నుంచి తెలంగాణకు వచ్చిన కొందరు వ్యక్తులు ఇక్కడ ఎస్టీ రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు పొందుతున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు. సంబంధిత వ్యక్తుల స్థానికత, ధ్రువపత్రాల అర్హతలను నిబంధనల ప్రకారం పరిశీలించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు



అర్హులకే అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం నుంచి నేటి వరకు లంబాడాలు రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్నారని జాదవ్ మహేందర్ పేర్కొన్నారు. లంబాడాల స్థానికత, రాజ్యాంగబద్ధ హక్కులపై అసత్య ప్రచారాలను సహించబోమని స్పష్టం చేశారు. లంబాడాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. సమావేశంలో లంబాడా ఐక్యవేదిక ప్రతినిధులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పి హెచ్ డి లో డాక్టరేట్ పట్టా పొందిన పోతుగంటి నరేష్ కుమార్ కు అభినందనలు.

**ప్రభుత్వ విప్ వేముల వీరేశం.**



లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి) మండలంలోని పొట్టపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి నరేష్ కుమార్ ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి హెచ్ డి డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకల సందర్భంగా గురువారం రోజున ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఉన్నత విద్యలో పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 8వ తేదీన జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో ఓయూ చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షతన నిర్వహించిన 85వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత్ బయోటెక్ ఫౌండర్, చైర్మన్ పద్మభూషణ్ డాక్టర్ కృష్ణ ఎం. ఎల్లా , ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కుమార్ చేతుల మీదుగా నరేష్ కుమార్ పొలిటికల్ సైన్స్ విభాగంలో పి హెచ్ డి డాక్టరేట్ పట్టాను అందుకోవడం విశేషం.

# కుమారి గ్రామంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**నేరడిగొండ, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**మండలంలోని కుమారి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనను, కసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్లు సాగించిన అరాచకాలను ఎదిరించి పోరాడిన వీర నేల మన తెలంగాణ అని కొనియాడారు. రజాకార్ల రాక్షస కాండను తుదముట్టించి, విమోచన బావుటా ఎగరేసి, తెలంగాణ ప్రజలకు బానిస సంకెళ్ల నుండి విముక్తి ప్రసాదించిన చారిత్రక దినమిదని పేర్కొన్నారు. మన స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న , ఉప సర్పంచ్ ఆడెపు రవి, పంచాయతీ సెక్రటరీ దత్తహరి, వార్డు సభ్యులు



వి. సాయి కిరణ్, జి. సంతోష్, జాదవ్ ఆకాష్, తెడ్డు లలిత బ్రమ్మం, ఆరెపల్లి విజయలక్ష్మి రమణయ్య, సంబు, కారోబార్ ఎన్.రాజు పంచాయతీ మల్టీ వర్కర్లు, కారోబార్ రాజు, అలాగే గ్రామానికి చెందిన చిన్నలు, పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకోలిలో ఘనంగా 'ప్రజాపాలన'

### సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యం: సర్పంచ్ మడావి కిషన్

**అదిలాబాద్ టౌన్,సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**అదిలాబాద్ మండలం అంకోలి గ్రామంలో గురువారం 'ప్రజాపాలన' కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మడావి కిషన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మడావి కిషన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతోనే ఈ ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజల నుంచి వివిధ పథకాలకు సంబంధించిన అప్లికేషన్లు, అర్జీలను స్వీకరించారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారులు, మురుగునీటి పారుదల వంటి మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను త్వరితగతిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి



కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచ్ దండ్ల దత్తు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మణ చాంద మండల కేంద్రంలో భక్తి శ్రద్ధలతో వినాయకులకు పూజలు



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)**మండల కేంద్రంలో గురువారం రోజున గరుడ కింగ్స్ యూత్ వారు వినాయకుని నవరాత్రుల ను పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు గ్రామంలో భక్తిశ్రద్ధలు వెల్లి విరిసాయి. ప్రముఖ పూజారి ప్రహ్లదశర్మ ఆధ్వర్యంలో గణనాథుని కి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గణనా థుని ఆశీస్సులు గ్రామ ప్రజల మీద ఉండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని వారు కోరారు. గురు వారం రోజున గణనాథుల మండపాలలో అన్నదాన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే హజరత్ ఇబ్రహీం ధంస వారి ఉర్సు ఉత్సవాలు



**నిర్మల్ టౌన్ : సెప్టెంబర్ 17 ( ప్రజాజ్యోతి )** శుక్రవారం సాయం త్రం హజరత్ మీర్జ ఇబ్రహీం బేగ్ ధంస వారి ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అల్లమా ఇక్బాల్ యూత్ ఎడ్యుకేషనల్ సంఘ అధ్యక్షులు అమీన్ బాబా తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ మత పెద్దలు పాల్గొనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రహీల్, మాజీ కౌన్సిలర్ అన్వర్, ఆథర్, జఫర్, నవీద్, నయీమ్, అజర్, సదత్, సలీం, వాసీక్, ఫర్హాన్, శారీక్, ఇసాక్ అలీ తదితరులు నిర్వాహకులు పాల్గొనున్నారని పేర్కొన్నారు.

## రైతువేదికలో ఎంపీపీ సాధారణ సర్వసభ్య సమావేశం

**అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**



**సారంగాపూర్, సెప్టెంబర్ 17:(ప్రజా జ్యోతి** సారంగాపూర్ రైతువేదికలో గురువారం ఎంపీపీ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై మండల అభివృద్ధి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు.అలాగే కౌట్ల(బి), ఆలూర్ పీఏసీఎస్ చైర్మన్లు సమావేశంలో పాల్గొన్నారు. గ్రామాల వారీగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై అధికారులు వివరాలు వెల్లడించారు. ప్రజా సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సమావేశంలో సూచించారు.

## విమానాశ్రయ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**సీఎం సమీక్షకు పూర్తి వివరా లతో సిద్ధంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి)** అదిలాబాద్ విమానాశ్రయ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని, సీఎం సమీ క్షకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదికారులను ఆదేశించారు.ఆది లాబాదు జిల్లాలో విమానా శ్రయ నిర్మాణ ప్రక్రియను వేగ వంతం చేసేందుకు జిల్లా కలె క్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో గురువారం కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ నెల 22న రా ష్ట్ర ముఖ్యమంత్రి విమానా శ్రయ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించ నున్న నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా విమానాశ్రయ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతి, భూసేకరణ, సర్వే తది తర అంశాలపై కలెక్టర్ అధికారులతో సమగ్రంగా సమీక్షించా రు. ముఖ్యమంత్రి సమీక్ష స మావేశానికి అవసరమైన అ న్ని వివ రాలు, నివేదికలను తాజా సమాచారంతో సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో తమకు అప్పగించిన బాధ్యత లను పూర్తి చేయాలని సూ చించారు. భూసేకరణ, సర్వే తదితర ప్రక్రియలను వేగవంతం చేసి, విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైనత దుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.రా జేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, సర్వే శాఖ ఏడీ ప్రభాకర్, ఏవో వర్ణ తదితర అధి కారులు పాల్గొన్నారు.


## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి అధికారులు**



**సారంగాపూర్, సెప్టెంబర్ 17: ప్రజాజ్యోతి**ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సారంగాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో మండల కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజా పాలన స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, వారి సంక్షేమంతో పాటు మండల అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, మార్కెట్ డైరెక్టర్స్,కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10% ఎస్టీ రిజర్వేషన్ జీవోకు 3 ఏళ్లు: నేరడిగొండలో గిరిజనుల సంబరాలు



**నేరడిగొండ సెప్టెంబర్ 17 ( ప్రజాజ్యోతి):**తెలంగాణలో ఎస్టీల రిజర్వేషన్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ కేసీఆర్ సర్కార్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, నేరడిగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. బోథ్ శాసనసభ్యులు డాక్టర్ అనిల్ జాదవ్ పిలుపు మేరకు మండల బీఆర్ఎస్ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు ఒకచోటకు చేరి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... గిరిజనుల దశాబ్దాల కల అయిన 10 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తూ కేసీఆర్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నం.33 (తేదీ: 30-09-2022) విడుదల చేసిందని గుర్తుచేశారు. ఈ నిర్ణయంతో నేడు విద్యా, ఉద్యోగ రంగాల్లో గిరిజన బిడ్డలకు విస్తృతమైన అవకాశాలు లభిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. విద్యా ప్రవేశాల్లోనూ ఈ 10% రిజర్వేషన్ అత్యంత కీలకంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, పలు గిరిజన సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి వేడుకలు



**నేరడిగొండ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**మండలంలోని కుమారి గ్రామంలో 'యువసేన యూత్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి వేడుకలు అలరిస్తున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ప్రతిరోజూ గణపతి మండపం వద్ద భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ భక్తులను ఆకట్టుకుంటున్నారు.ఈ సందర్భంగా భజన బృందం సభ్యులను యువసేన యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భజన బృందం సభ్యులు మాట్లాడుతూ... ప్రతిరోజూ గణపయ్య ముందు భజనలు నిర్వహించడం వల్ల గ్రామానికి శుభం కలుగుతుందని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ లంబోదరుడిని వేడుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, యువసేన యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని క్షేత్రస్థాయిలో దృఢంగా అమలు చేయడం దేశంలోనే తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోదీ హయాంలోనే జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాకుండా నిర్ణయాత్మకమైన, శక్తివంతమైన సమాధానాలను ఇచ్చే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. మోదీ హయాంలోనే దేశంలో నక్సలిజం నిర్మూలించామని గుర్తు చేశారు. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమయ్యాయని వెల్లడించారు. అలాగే దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయని స్పష్టం చేశారు. అంతర్గత భద్రత, సరిహద్దు నిర్వహణలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా అమిత్ షా ప్రస్తావించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

"ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానం క్షేత్రస్థాయిలో అమలు కావడాన్ని దేశం మొదటిసారిగా చూసింది. ఆర్టికల్ 370 రద్దు, సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి నిర్ణయాలు జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ ఇక కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని నిరూపించాయి. నిర్ణయాత్మకమైన సమాధానాలను ఇస్తుందని ప్రపంచానికి చాటిచెప్పాయి. దేశంలో అంతర్గత తిరుగుబాట్లను సమర్థవంతంగా అదుపు చేశాం. అలాగే దీర్ఘకాలిక ప్రాదేశిక, జాతిపరమైన సమస్యలు పరిష్కారం దిశగా సాగుతున్నాయి. నక్సలిజాన్ని నిర్మూలించాం. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమయ్యాయి. దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయి. దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత అనేది ఒక కీలకమైన పునాది. "

**కర్ణాటక ప్రజలకు షా శుభాకాంక్షలు**

మరోవైపు, హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు నిజాంలు, రజాకార్ల క్రూర పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులకు కేంద్ర హోం అమిత్ షా నివాళులర్పించారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రజలకు హైదరాబాద్ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చారిత్రక దినం భావి తరాలకు దేశభక్తి, ధైర్యసాహసాల స్ఫూర్తిని నిరంతరం గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. "హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా కర్ణాటక ప్రజలకు శుభాకాంక్షలు. అవిభక్త భారతదేశాన్ని నిర్మించే

## జగదీశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన కూచాడి శ్రీహరిరావు

**మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి**



**సారంగాపూర్, సెప్టెంబర్ 17: ప్రజాజ్యోతి**మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు జగదీశ్వర్ భార్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరిరావు గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి మనోధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్‌రెడ్డి, దాసరి రమేష్, విలాస్‌రావు, నవీన్‌రెడ్డి, సత్యం, ఈశ్వర్, రాజేందర్, డీలర్ సంఘం అధ్యక్షుడు నారాయణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ప్రజా పాలన దినోత్సవం' సంబరాలు



**సోనాల, సెప్టెంబర్ 17 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలో 'ప్రజా పాలన దినోత్సవం' వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల సార్వభౌమాధికారాన్ని, స్వేచ్ఛను స్మరించుకుంటూ స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం లో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మల్లేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, గ్రామ స్థాయిలోనే ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు.

## డీలర్ ఓస మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన కూచాడి శ్రీహరి రావు



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన డీలర్ ఓస మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావు గురువారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమ్ భీమ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్, కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అస్గర్, మాజీ జెడ్పిటిసి నారా గౌడ్, ప్రతాపరెడ్డి, గంగాధర్ గౌడ్, తునికి నారాయణ, సంఘం రాజ్యలక్ష్మి రాజు, మోహన్, తదితరులు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీ సోయం బా పూరావు



**ఇచ్చోడ, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక గంగ రెడ్డి గార్డెన్ లో గురు వారం రాజీవ్ గాంధీ పంచా యతీ రాజ్ సంఘటన్ సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షు లు సోయం బాపూరావు హా జరయ్యారు. ముందుగా స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు బీజేపీ, బిఆర్ఎ స్ పార్టీల నుంచి కాంగ్రెస్ ఎ ర్టీలో చేరిన సర్పంచ్ లకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సందరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్య క్షులు నరేష్ జాదవ్, బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్, మా జీ డిసీసీబీ చేర్మెన్ అడ్డి భో జా రెడ్డి నాయకులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొ న్నారు.

## వినాయకుడి సన్నిధిలో మోదీ ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు

**ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా**

**ప్రియదర్శిని నగర్‌లో మహిళల భక్తిశ్రద్ధలు**

**ఆయురారోగ్యాలతో దేశ సేవ కొనసాగించాలని**

**గణనాథుడిని ప్రార్థించిన మహిళలు**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 17 , ( ప్రజాజ్యోతి ).** ప్రధాని నరేంద్ర మోదీ జన్మది నాన్ని పురస్కరించు కుని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రియ దర్శిని నగర్‌లో శ్రీ గణేష్ మండలి వద్ద మహిళలు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. గురువారం గణనాథుడి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన మహిళలు ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా మహిళలు విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండి మరింత కాలం దేశ ప్రజలకు సేవలందించాలని, దేశ అభివృద్ధి కోసం తన కృషిని కొనసాగించడానికి ఆ వినాయకుడు ఆయనకు మరింత శక్తిని ప్రసాదించాలని గణనాథుడిని వేడుకున్నారు. దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని వారు ప్రార్థించారు.

**దేశ ప్రగతికి మరింత కృషి చేయాలని ఆకాంక్ష**

ప్రధాని మోదీ జన్మదినాన్ని ఒక ప్రత్యేక సందర్భంగా భావించిన మహిళలు.. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో దేశ సేవను కొనసాగించాలని ఆకాంక్షించారు. గణపతి ఆశీస్సులతో దేశం మరింత ప్రగతి సాధించాలని, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని కోరుకున్నారు.గణనాథుడి సన్నిధిలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తి వాతావరణంలో కొనసాగింది. మహిళలు సమష్టిగా పూజల్లో పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు**

ప్రియదర్శిని నగర్ గణేష్ మండలి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణపతి నామస్మరణతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం ప్రసాదాలను స్వీకరించారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా గణనాథుడి సన్నిధిలో నిర్వహించిన ఈ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం ద్వారా దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని మహిళలు ఆకాంక్షించారు.

# వృత్తి నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి



ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి)** సమాజ అభివృద్ధిలో వృత్తి నైపుణ్యాలు కలిగిన విశ్వక ర్మల పాత్ర ఎంతో కీలకమని, వారి సంక్షేమానికి ప్రభుత్వం సముచిత ప్రాధాన్యతని స్తోందని ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. గురువారం ఆది లాబాదు కలెక్టరేట్ సమావే శ మందిరంలో నిర్వహించిన విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఆయనముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సల హాదారులు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో శ్రమ కు, సాంకేతికతకు రూపమి చ్చిన విశ్వకర్మ సేవలు చిర స్మరణీయమని, వారి అభ్యు న్నతికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవాల ద్వారాభ విష్యత్ తరాలకు వారి సేవలు తెలియజేయవచ్చని, తద్వారా యువత మంచి మా ర్గాన్ని ఎంచుకునే ఆస్కారం ఉందన్నారు. ప్రతి ఒక్కరు జిల్లా అభివృద్ధిలో భాగస్వా ములు కావాలని ఆకాంక్షిం చారు.సమాజానికి వెన్నుద న్నుగా నిలు స్తున్న చేతివృ త్తుల వారిని అన్నివిధాలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జి ల్లాలో విశ్వకర్మ వంశీయుల అభ్యున్నతికి, ప్రభుత్వ పథ కాలు అర్హులైన అందరికీ అందేలా తగిన చర్యలు తీ సుకుంటు న్నామని తెలిపారు. విశ్వకర్మ రుణాలను సైతం అందించడం జరుగు తుందని, యువత వారి వృత్తిగత నైపుణ్యాలను మెరు గుపరచుకొని ఆర్థికంగా బ లపడాలని ఆకాంక్షించారు.స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ కుల వృత్తులను నమ్ముకుని జీవి స్తున్న వారి సంక్షేమం కోసం అందరం ఐక్యంగా కృషి చే యాలన్నారు. ఇలాంటి వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అంతకు ముందు అతిథులందరూ కలిసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్.రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా,మా ర్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సబ్ కలెక్టర్ ప్రణయ్ కు మార్, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారీ, ఈడీ మనోహర్, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్ర తినిధులు, అధికారులు, సి బ్బంది, తదితరులు పాల్గొ న్నారు.